# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 10, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## బల్దియాలో ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి



2లో...




2 లో..

# ఎరువుల బస్తాలను నొక్కేసిన సొసైటి డైరెక్టర్లు

- నాలుగేళ్లుగా సొసైటీకి బకాయి పడ్డ ఏడు లక్షలు
- ఆడిట్‌లో బయటపడ్డ అవినీతి బాగోతం
- సీఈవోకు నోటీసులు జారీ
- రికవరీ చేయాలని అధికారుల ఆదేశం

చందుర్తి, ప్రభాతవార్త: రైతులు సాగు చేసే పంటల కోసం ఎరువుల బస్తాల కోసం క్యూలు కట్టి రైతులు కష్టాలు పడ్డ పరిస్థితుల్లో డైరెక్టర్లు మాత్రం వందల సంఖ్యలో ఎరువుల బస్తాలను కాజేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. చందుర్తి ప్రాథమిక సహకార సంఘం పరిధిలో సంఘం డైరెక్టర్లు తమ అవసరాల కోసం ఏడు లక్షలకుపైగా ఎరువుల బస్తాలను నాలుగు సంవత్సరాల క్రితం తీసుకొని, సహకార సంఘానికి మొండి చేయి చూపారు.



2 లో..

# రత్నం వచ్చింది.. సంతోషం ఇక పివి జిల్లా రావాలి

## హుజురాబాద్ ప్రజల చిరకాల వాంఛ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రపంచ దేశాలకు ఆర్థిక సంస్కరణ మొదలుకుని అణుశక్తి వరకు దేశాన్ని బలోపేతం చేసిన మహనీయుడు.. భారత దేశంలో భూసంస్కరణలతో పాటు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి ఆనాడే పెద్దపీట వేసి, ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్య పరిపాలన విధానాలను చాటిచెప్పిన హుజురాబాద్ బిడ్డకు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఆవార్డు ఇవ్వడం తెలుగుజాతికి గర్వకారణం.

## మీకోసం ప్రజాహిత యాత్రనై వస్తున్నా, ఆశీర్వదించండి

- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు బండి బహిరంగ లేఖ
- నేటి నుండి కొనసాగనున్న తొలి విడత యాత్ర

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: మీ ఆశీస్సుల కోసం ప్రజాహిత యాత్రగా మీ గడపకొస్తున్నా, ఆశీర్వదించండి అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు.

2లో...



## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



2లో...

**దోమల నివారణకు ఫ్రైడే - డ్రైడే ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని, దోమల నివారణకు ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.

## ఈవీఎం గోడౌన్‌లో మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి, ఈవిఎంలను భద్రపరచడం, వెబ్ కాస్టింగ్ గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. శుక్రవారం ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ, ఈవిఎంలో గోడౌన్‌లో ఈవీఎం బ్యాలెట్ యూనిట్ (బియు) కంట్రోలింగ్ యూనిట్(సియు), వివిపాట్ యంత్రాలను పరిశీలించడం జరిగింది.

# రత్నం వచ్చింది.. సంతోషం ఇక పివి జిల్లా రావాలి

**మొదటి పేజి తురువాయి..**

దీనిపై శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాలలో హర్షదిరేకలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు గడ్డపై ముఖ్యమంత్రిగా, కేంద్రంలో అనేక పదువులు సమర్థవంతంగా నిర్వహించి, ప్రతిపక్ష పార్టీల దిగ్గజ నేతల చేత శభాష్ అని ప్రశంసలు అందుకున్న పివి నర్సింహరావు, పేరు పుట్టిన గడ్డపై చిరస్థాయిగా నిలిచిపోవాలంటే.. హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతంలో 14-16 మండలాల ప్రజలు చిరకాలంగా పివి నర్సింహరావు పేరున పివి హుజురాబాద్ జిల్లాగా ఇక ఏర్పాటు చేయవల్సింది.. ఇవ్వావల్సింది.. ప్రకటించివల్సింది.. ప్రభుత్వ గెజిట్ జారీ చేయవల్సింది రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలే.. అని హుజురాబాద్ ప్రాంత ప్రజలు శుక్రవారం చర్చోరపర్చులుగా చర్చించుకుంటున్నారు. పివి నర్సింహరావు మహోన్నత నేతగా పరిపాలన దక్షుడిగా దేశ రాజకీయాలలో అణిముత్యంగా నిలిచిన పివి నర్సింహరావు ఆయన పుట్టి పెరిగిన భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం హుజురాబాద్ ప్రాంత ప్రజలు పివి నర్సింహరావు జిల్లా ఏర్పాటు కోసం జెఎసిగా ఏర్పడి అనేక సంవత్సరాలుగా ప్రజాపొరాటాలు చేస్తున్నారు. ప్రతి 5ఏండ్లకోసారి ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీలు మేము అధికారంలోకి వస్తే పివి జిల్లా ఏర్పాటు చేస్తామని, ఎంతో మంది నేతలు హామీలు ఇచ్చారు. నేటికి రూపుదాల్చలేదు.. దేశ రాజధాని నడిబోడ్డున ఉన్న భారత ప్రభుత్వం పివి నర్సింహరావుకు భారతరత్న అవార్డు ప్రకటించి, రెండు తెలుగు రాష్ట్రాల 10కోట్ల ప్రజల మనోభావాలతో పాటు 140 కోట్ల మంది భారత ప్రజల అభిమానాన్ని భారతీయ జనతా పార్టీ చురగన్నది అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తికాదు. కరీంనగర్ పాత జిల్లా మంథిని శాసనసభ స్థానం నుండి రాష్ట్ర క్యాబినేట్ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, హుస్నాబాద్ శాసనసభ స్థానం నుండి క్యాబినేట్ మంత్రులుగా పొన్నం ప్రభాకర్‌లు హుజురాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, చిరస్థాయిగా దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహరావు జిల్లాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మెప్పించి, ఒప్పించి జిల్లాగా నామకరణం



చేస్తే.. పివి నర్సింహరావు పేరుతో పాటు ఈ ఇద్దరి క్యాబినేట్ మంత్రుల పేర్లు చరిత్ర పుటల్లో సూర్య చంద్రులు ఉన్నంతకాలం.. చరిత్ర పుటలు చరగన్నంత కాలం.. పివి పేరు నిలిచిపోతుందని, హుజురాబాద్ ప్రాంత ప్రజలు గొంతెత్తి గోషిస్తున్నారు. కాంగ్రెస్ దిగ్గజనేత పివికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాగా ఏర్పాటుకు నిలబడుతుందా..? మరుగున పడుతుందా..? ఈ జిల్లా కాంగ్రెస్ అధిష్టానమే తేల్చుకోవల్సిన సమయం ఇది.. వంగర.. హుజురాబాద్‌లలో సంబరాలు.. స్వర్గీయ భారత ప్రధాని పివి నర్సింహరావుకు భారత ప్రభుత్వం శుక్రవారం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ప్రకటించడంతో.. పివి స్వగ్రామం వంగర, హుజురాబాద్ పట్టణం అంబేద్కర్ చౌక్ వద్ద వందల సంఖ్యలో ప్రజలు బయటకు వచ్చి పండుగ చేసుకున్నారు. పివి చిత్రపటాలకు పూలమాలలు వేసి, అటు వంగరలో.. ఇటు హుజురాబాద్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. బాణసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేసారు. పివి జిల్లా హుజురాబాద్ సాధన కమిటీ దేవోజు సదానందం, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.

# ఎరువుల బస్తాలను నొక్కేసిన సొసైటీ డైరెక్టర్లు

**మొదటి పేజి తురువాయి..**

సొసైటీకి డబ్బులు చెల్లించాల్సింది పోయి మొండి బకాయిలుగా మారారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎరువుల అమ్మకాలు, విత్తనాల అమ్మకాలను చేపట్టగా, రైతులు ఎరువుల కోసం డబ్బులు చెల్లించి, క్యూలో బస్తాలను తీసుకు వెళ్లగా, ఇందులో పని చేసే సంఘం డైరెక్టర్లు తమ సొంత అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎరువుల బస్తాలను తీసుకెళ్లి నేటికి డబ్బులు చెల్లించకపోవడంతో సహకార బ్యాంక్ అధికారులు చందుర్తి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోటీసులు జారీ చేశారు. ఇందులో ఒక డైరెక్టర్ నాలుగు సంవత్సరాల క్రితం 1,80,000 రూపాయల ఎరువు బస్తాలను తీసుకెళ్లి సంఘానికి మొండి చేయి చూపాడు. దీంతో మిగతా డైరెక్టర్లు కూడా ఒక్కొక్కరు లక్ష చొప్పున ఎరువు బస్తాలను తీసుకెళ్లడంతో సంఘానికి పెద్ద ఎత్తున బకాయిలు ఏర్పడ్డాయి. ఇటీవల సంఘం అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశ పెట్టి అనంతరం ఈ అవినీతి బాగోతం బయటపడింది. రైతులకు సేవ చేయాల్సిన డైరెక్టర్లే అవినీతికి పాల్పడటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల సహకార సంఘానికి ఆడిట్‌కు వచ్చిన రుద్రంగి బ్యాంక్ మెనేజర్ రమేష్‌కు ఈ విషయం దృష్టికి వచ్చింది. దీంతో వెంటనే ఎరువుల బస్తాల డబ్బులు రికవరీ చేయాలని సిఈవోకు నోటీసులు జారీ చేశారు. లేని పక్షంలో సిఈవో వేతనంలో కోతలు విధించడంతోపాటు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో హెచ్చరించారు. అలాగే ఎరువుల బస్తాలు తీసుకున్న డైరెక్టర్లపై అనర్హత వేటు వేస్తామని నోటీసులో హెచ్చరించారు. ఏది ఏమైనా చందుర్తి సింగల్ విండోలో ఎరువుల అవినీతి బాగోతం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా జిల్లా సహకార అధికారులు స్పందించి చందుర్తి సొసైటీలో జరిగిన ఎరువుల అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, డైరెక్టర్లు తీసుకున్న ఎరువుల డబ్బులు రికవరీ చేయాలని మండల రైతులు కోరుతున్నారు. ఈ విషయమైనా చందుర్తి సింగల్ విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి గంగారెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా, సొసైటీలో సంఘం డైరెక్టర్లు ఎరువుల బస్తాలు తీసుకున్న మాట వాస్తవమేనని ధ్రువీకరించారు.

**డైరెక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తాం**

**- గంగారెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, సహకార సంఘం**



చందుర్తి సహకార సంఘం నుంచి ఎరువుల కొనుగోలు చేసిన సంఘం డైరెక్టర్ల నుంచి వెంటనే డబ్బులు రికవరీ చేస్తామని సహకార సంఘం ముఖ్య కార్య నిర్వహణాధికారి గంగారెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డైరెక్టర్లు వెంటనే సంఘానికి డబ్బులు చెల్లించాలని కోరారు.

## ఈవీఎం గోడౌన్‌లో మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ

**మొదటి పేజి తురువాయి..**

శుక్రవారం ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ, ఈవిఎంలో గోడౌన్‌లో ఈవీఎం బ్యాలెట్ యూనిట్(బియు) కంట్రోలింగ్ యూనిట్(సియు), వివిపాట్ యంత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బీఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, ఎంఐఎం బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజి తురువాయి..**

శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా పూడూర్‌లోని జిల్లాపరిషత్ హైస్కూల్, కొండగట్టులో నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దోమల వల్ల మలేరియ, ఫైలేరియా,డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున అందుచేత పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నందున అందుచేత పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పారిశుద్ధ్యంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ త్రాగునీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడం,ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉందా లేదా అది ఎలా పనిచేస్తుంది, నాణ్యత ఉందా లేదా,క్లోరినేషన్ ఏ విధంగా జరుగుతుందని, పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సిబ్బంది ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సూపర్ వైజరీ అధికారులను,మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసే విదంగా తగిన ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడర్,కొండగట్టు, ప్రత్యేక అధికారులు మణిదీప్, వెంకటేశం, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎస్ఎచ్‌జి మహిళలు, గ్రామస్తులు, అంగన్వాడీలు,పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి

**మొదటి పేజి తురువాయి..**

**- మినీ స్టేడియంను విద్యార్థులు,యువత సద్వినియోగం చేసుకోవాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :** సిరిసిల్ల బల్దియా పరిధిలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్ల బల్దియాకు చెందిన అద్దె గదులు, స్టేడియం, కొత్త చెరువు బండ్ అండ్ పార్క్ తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం మున్సిపల్, స్పోర్ట్స్, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ నిధులతో నిర్మించిన అద్దెగదులు ఖాళీగా ఉండకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం ఎన్ని అద్దె గదులు ఖాళీగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. సిరిసిలన పాత, కొత్త బస్టాండ్‌లు, మార్కెట్ ఏరియాలో మొత్తం 86 ఖాళీగా ఉన్నట్లు అధికారులు కలెక్టర్ వివరించారు. వాటిని వెంటనే అద్దెకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిమ్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ , పెద్దపెద్ద దుకాణాలకు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ఏర్పాట్లు చేయాలని, ఆయా గదులు బేస్‌దరకే ఇస్తామని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్లలో ఇప్పటి వరకు ఇంటి పన్ను, నల్లబిల్లుపై అడుగగా ఇంటి పన్ను 69 శాతం, నల్ల బిల్లులు 49 శాతం వసూలు చేసినట్లు అదికారులు కలెక్టర్‌కు తెలిపారు. వచ్చే నెలలోగా 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. భారీగా ఇంటి పన్ను, నల్ల బిల్లులు బకాయి ఉన్న వారితో సమావేశం ఏర్పాటు చేయాలని బకాయిలను తప్పనిసరిగా వసూల్ చేయాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్‌లు నిబందనల మేరకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. మినీ స్టేడియంలో నిర్వహించనున్న వాలీబాల్ ట్రోఫీ ఏర్పాట్లు, పోటీలకు ఇప్పటి వరకు ఎన్ని టీంలు పేర్లు నమోదు చేసుకున్నాయని డివైఎస్ఓ రాందాస్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎనిమిది టీంలు మాత్రమే పేర్లను నమోదు చేసుకున్నట్లు ఎంట్రీ పీజ్ వల్ల కొన్ని టీంలు వాలీబాల్ పోటీలకు ముందుకు రావడం లేదన్నారు. స్లేడియంలో స్కేటింగ్ ట్రాక్, క్రికెట్ నెట్లో బౌలింగ్ మిషన్ ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని ప్రణాళికలను సిద్దం చేయాలని ఆయా ఆటలు స్టేడియంలో ప్రాక్టీసు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. మినీ స్టేడియంను విద్యార్థులు, యువత ఉపయోగించుకునేలా ప్రొత్సహించడంతో పాటు నిర్ణీత రుసుం వారి నుంచి వసూల్ చేయాలని కలెక్టర్ సూచించారు. మినీ స్టేడియంలో వివిద ప్రైవేట్ ఈవెంట్ల నిర్వహణకు ఇపుడు ఉన్న రుసుం పెంచాలని పెర్కొన్నారు. సిరిసిల్ల కొత్తచెరువు బండ్ అండ్ పార్క్ నిర్వహణపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దీని నిర్వహణ ప్రైవేటు వారికి అప్పగించేందుకు టెండర్లు ఆహ్వానించామని అధికారులు తెలుపగా పార్క్ నిర్వహణలో మంచి అనుభవం ఉన్న వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డిఈఓ రమేష్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, టిపిఎస్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం ప్రజాహిత యాత్రనై వస్తున్నా, ఆశీర్వదించండి

**మొదటి పేజి తురువాయి..**

శనివారం నుండి ప్రజాహిత యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ ప్రజలకు లేఖలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు చేసి మేడిపల్లి నుండి ప్రారంభమయ్యే తొలివిడత యాత్ర నుండి ఈనెల 15 వరకు కొనసాగనుంది. తొలిరోజు మేడిపల్లి, కొండాపూర్, రంగాపూర్, భీమారం, మన్నెగూడ, బొమ్మెన, దూలూరు, సరికొండ, కథలాపూర్ గ్రామాల్లో పాదయాత్ర చేసి, రాత్రి కథలాపూర్‌లో బండి సంజయ్ బస చేసి, తొలివిడత ప్రజాహిత్రలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో యాత్రను కొనసాగించనున్నారని, ఆయా మండలాల్లో వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుసుకునేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారని లేఖలో పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టనున్నారని, అదే సమయంలో గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజాహిత యాత్ర ద్వారా మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారని, గల్లీలో ఎవరున్నా దేశ రక్షణ, ప్రజల అభ్యున్నతి కోసం మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ మళ్లీ ఏర్పడాల్సి ఉందనే నినాదాన్ని కూడా ప్రజాహిత యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పించారు.



# తాళాలు వేసిన ఇండ్లలో దొంగల బీభత్సం





- బంగారు అభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు
- మర్తన్‌పేటలో మూడు ఇండ్లలో చోరీ
- వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ,సీఐ కిరణ్‌కుమార్ పరిశీలన

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తాళాలు వేసిన ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నారు. మూడు ఇండ్లలో దొంగల బీభత్సం సృష్టించిన ఘటన కోనరావుపేట మండలం మర్తన్‌పేటలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోనాల నర్సింగం తన కొడుకు ఇటీవల విదేశాల నుంచి రావడంతో ఇంటికి తాళం వేసి, సిరిసిల్లకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చోరబడి, బీరువాలో ఉన్న 5 తులాల బంగారు అభరణాలు, 20 తులాల వెండి అభరణాలతో పాటు రూ.25 వేల నగదును ఎత్తుకెళ్లారు. అదే గ్రామంలో కుమ్మరి రమేష్‌కు చెందిన ఇంట్లో వెటర్నీ వైద్యుడు సాగర్ నివాసం ఉంటున్నాడు. ఆ ఇంట్లో కూడా దొంగలు పడి రూ.2 వేల నగదుతో పాటు అర తులం బంగారం, 9 తులాల వెండి అభరణాలు ఎత్తుకెళ్లారు.మోకనపల్లి లచ్చవ్వ ఇంట్లోకి చొరబడ్డ దొంగలకు ఎలాంటివి దొరకకపోవడంతో వెనుదిరిగారు. కాగా మంగళ్లపల్లి గ్రామంలో జరిగిన సంఘటన మరువకముందే మర్తన్‌పేటలో దొంగలు మూడు ఇండ్లలో దొంగతానికి పాల్పడడంతో పోలీస్‌లకు సవాలుగా మారింది. ఘటన స్థలానికి క్లూస్ టీంతో పాటు డాగ్‌స్క్వాడ్‌తో పోలీస్‌లు దర్యాప్తుచేశారు. సంఘటన స్థలానికి వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారీ మాట్లాడుతూ త్వరలోనే దొంగలను పట్టుకుంటామని,సీసీ కెమెరాల ఆదారంగా దొంగలను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో జరిగిన దొంగతనం మాదిరిగానే ఇక్కడ జరిగిందనీ, ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా దాతలు ముందుకు రావాలన్నారు. ఏదిఏమైనా వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో.. మహిళ సజీవ దహనం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** విధి వంచిత ఆ రైతు కుటుంబంలో మరణం వెంటాడింది.. ఆరుగాలం కష్టించి పండించిన పత్తిపంట.. ఆర్థికంగా ఆదుకుంటుందని ఇంట్లో నిల్వచేస్తు.. షార్ట్ సర్క్యూట్‌తో నిండు ప్రాణాలనే బలిగొన్న సంఘటన మర్రిపల్లిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన రైతు తోడేటి సౌందర్య (55) అనే మహిళ ఇంట్లో వంట పనులు చేసుకుంటుండగా, ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి, పత్తి బస్తాలు ఉన్న మూలలో మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుకు సౌందర్య ఆదారబాదరగా.. బియ్యం బస్తాలను పక్కవేసే కోణంలో ఆ బస్తాలు అమెపై పడడం మంటలు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో.. అమె మంటల్లో కాలి సజీవదహనం అయింది. జరిగిన సంఘటనపై భర్త రాజయ్య కమాలపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని, పంచానామా నిర్వహించి, కేసు నమోదు చేసారు. షార్ట్ సర్క్యూట్ వల్ల మనిషి ప్రాణాలతో పాటు ఎనిమిది క్వింటాల పత్తి, ఆరు క్వింటాల బియ్యం కాలి బుడిద అయిపోయాయి. మహిళ రైతు సౌందర్య మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కూమార్తె ఉన్నారు. రోడ్డున పడ్డ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఈ కేసును కమలాపూర్ సిఐ సంజీవ్ దర్యాప్తు చేస్తున్నారు.



## పివి నరసింహారావుకు
# ఘనంగా నివాళులు

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** బహుభాషా కోవిదుడు, తొలి తెలుగు ప్రధాని పివి నరసింహా రావు కి భారత అత్యుత్తమ పురస్కారం భారత రత్న ఇచ్చి గౌరవించడం యావత్ భారతదేశం హర్షించదగ్గ విషయం అని బిజెపి రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న పివి నరసింహా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీకి తెలుగు ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 70 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని గొప్ప కార్యాన్ని బిజెపి ప్రభుత్వం చేసిందని, పార్టీలకతీతంగా దేశ సేవ చేసే నాయకుడు నరేంద్ర మోడీ అని, అలాంటి నాయకున్ని విస్మరించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి రాహుల్ గౌడ్, ఏడుమ్యాకల మధుకర్, జంగం వంశీ, సామోజీ గౌతం, వనపర్తి పరుశురాములు, చందనం కిషోర్, ఉప్పుల గౌతం, బిజెపి రూరల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లాలో 16 మంది ఎస్సైల బదిలీలు

- ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో పనిచేస్తున్న 16 మంది ఎస్సైలను వివిధ పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.బుగ్గారం ఎస్సైగా నిధులు నిర్వహిస్తున్న ఎస్ సందీప్ కొడిమ్యాలకు,అక్కడ పనిచేస్తున్న వెంకట్రావు జగిత్యాల డిసిఆర్‌బికి జగిత్యాల డిఎస్‌బిఎ అనిల్ వెల్గటూర్‌కు వెల్గటూర్ ఎస్సై కె.శ్వేత కోరుట్ల ఎస్సై 2 గా అక్కడ ఉన్న ఇంద్రసేనారెడ్డి జగిత్యాల టౌన్ ఎస్సై 2 గా బదిలీ అయ్యారు.ధర్మపురి ఎస్సై రామకృష్ణ పెగడపల్లికి అక్కడ విధులు నిర్వహిస్తున్న చిర్ర సతీష్ గొల్లపల్లికి,గొల్లపల్లి ఎస్సై నరేష్‌కుమార్ జగిత్యాల సిసిఎస్‌కు,జగిత్యాల డిఎస్బీలో పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డి బుగ్గారంకు,కథలాపూర్ ఎస్సై పి.కిరణ్‌కుమార్ మల్లాపూర్‌కు అక్కడ పనిచేస్తున్న నవీన్‌కుమార్ కథలాపూర్‌కు బదిలీ అయ్యారు.జగిత్యాల టౌన్ ఎస్సై అబ్దుల్ రహీం మల్యాల ఎస్సై అక్కడ పనిచేస్తున్న తీగెల అశోక్ డిఎస్బీ జగిత్యాలకు,ధర్మపురిలో పనిచేస్తున్న ఎస్సై దత్తాద్రి జగిత్యాల టౌన్1గా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ ధర్మపురి ఎస్సై 1గా జగిత్యాలకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల కాలంలో జిల్లాలో ఇంతపెద్ద మొత్తంలో ఎస్సైల బదిలీలు కావడం ఇదే మొదటిసారి.

## నేరాలు-దారుణాలు

### మాజీ ఎమ్మెల్యే
## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన చాడ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బిరుదు రాజమల్లు ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం సుల్తానాబాద్‌లోని ఆయన నివాసంలో భార్య బిరుదు సుశీల, కుమారుడు, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌ను, రాధాకృష్ణ, బిరుదు శ్రీను, అనిల్, సంతోష్, కూతుళ్లను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పరామర్శించారు. బిరుదు రాజమల్లు చిత్ర పటానికి చాడ వెంకట రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ బిరుదు రాజమల్లు మండల పరిషత్ అధ్యక్షునిగా ఎన్నికైనప్పుడు తాను కూడా చిగురు మామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికై ఇద్దరం జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ప్రజా సమస్యలపై మాట్లాడే వారమని, ప్రజల కోసం, సమస్యలపై నిరంతరం స్పందించే నాయకుడని, రాజమల్లు అంచలంచెలుగా ఎదుగుతూ పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఈ నియోజక వర్గ అభివృద్ధిలో ఆయన పాత్ర అమోఘమైనదని, రాజమల్లు అధికార పార్టీలో ఉన్నప్పటికీ కూడా ప్రజా సమస్యలపై అటు అసెంబ్లీలో, ఇటు బయట మాట్లాడేవారని, నేను ఇందుర్తి శాసన సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా నాకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజస్తే నిరంతరం కార్మికుల, కష్ట జీవుల, శ్రమ జీవుల, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పని చేయాలని, ఉద్యమించాలని సూచించడం నాకు ఇప్పటికీ గుర్తుందని, అలాంటి గొప్ప మనసున్న మహానీయుడు రాజమల్లు మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, మండల కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సెల్ సభ్యులు బూడిద సదాశివ, నాయకులు పసుల మల్లారెడ్డి, శంకర్ గౌడ్, గణేష్ తదితరులున్నారు.

## మిసింగ్ కేసు నమోదు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం మోరాయిపల్లి గ్రామానికి చెందిన పల్లె పద్మ ఈ నెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. 8న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులకు సమాచారం అందించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మహిళ ఆచూకీ తెలిస్తే 8712597686, 9542570724 నెంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రత్యేకాధికారి శివ ప్రసాద్

**చందుర్తి, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని (జిల్లా మత్స్య శాఖ అధికారి) సంక్షేమ వసతి గృహ ప్రత్యేకాధికారి శివ ప్రసాద్ శుక్రవారం సాయంత్రం చందుర్తి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను చూసి వార్డెన్ రవీంద్ర స్వామిని అభినందించారు. పదవ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర స్వామి ఉన్నారు.



# పాత సర్వే ప్రకారం హైవే రోడ్డు చేపట్టాలంటూ నిరసన

కోరుట్ల, ప్రభాతవార్త

పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించాలని పట్టణంలోని సంగెం రోడ్డు ప్రాంతానికి చెందిన రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నుండి జగదలూ ్ర్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణ సర్వే పనులు జరుగుతున్నాయని, అందులో భాగంగా పట్టణంలో గత కొన్ని రోజుల నుండి నేషనల్ హైవే సర్వే అధికారులు రోడ్డు వెళ్లే ప్రాంతంలో సర్వే చేస్తున్నారు. తాజాగా గత మూడు రోజుల క్రితం పట్టణంలోని సంగెం రోడ్డు ప్రాంతంలో సర్వే చేపట్టి హద్దులు కేటాయించారు. గతంలో చేసి సర్వేలో కాకుండా వేరు భూముల నుండి సర్వే చేయడంతో



భూములు కోల్పోతున్న బాధితులు ఆందోళన చేపట్టి ఆర్డీఓకు వినతి చేశారు. శు క్రవారం ఆర్డీఓ రాజేశ్వర్ రైతులు కోల్పోతున్న భూముల వద్దకు చేరుకొని పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. నిరసనలో రైతులు గెల్లె శ్రీనివాస్, అల్లె నరేందర్, పసుల రాంగోపాల్, చంటి చంద్రబాబు, పసుల హరీష్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో ఉచిత దంత వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడెపు మధు-కమల పెళ్లిరోజు స ందర్భంగా వినాయక డెంటల్ కేర్ డాక్ట ర్ ఆడెపు అనురాగ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత దంత వైద్య శిబిరంలో సుమారు 2వందల మంది పిల్లలకు దంత సమస్యలు, విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం దంత సమస్యల పట్ల డాక్టర్ అనురాగ్‌లకు పలు సూచనలిచ్చారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, క్లబ్ అధ య్క్ష, కార్యదర్శులు వనపర్తి చంద్రమోహన్ -రమ్య, కుందారపు మహేందర్-ప్రేమలత, కొండబత్తిని రాధిక-కృష్ణ, అల్లాడి శోభ ప్రవీణ్, గ ంద్ర దిలీప్‌రావు, ఎలిమిల్ల ఉపాకిరణ్, గుంటుక సురేష్‌బాబు, లక్ష్మారెడ్డి, రవీందర్-గీత సుజాతలతో పాటూ క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మాఘమావాస్య అంజన్న జాతర

**-తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మాండవ్య నది తీరాన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి జాతర శుక్రవారం కన్నుల పండువగా సాగింది. ఎంతో విషిష్టత గల వీరాంజనేయస్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి, నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కామారెడ్డి హన్మాండ్లగౌడ్‌తో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని లింగన్నపేట మాండవ్య నది తీరాన ఉన్న అంజనేయస్వామి జాతర వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి దర్శించుకున్నారు. జాతర పురస్కరించుకుని ఆయా గ్రామాలలో దుకాణాలు వెలిశాయి. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌర్యం కల్గకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీలు దగ్గరుండి ఏర్పాట్లు



## లింగన్నపేట పీహెచ్‌సీకి ఎన్ క్వాస్ సర్టిఫికెట్

**-గుర్తింపుతో మూడేళ్లలో రూ. 9 లక్షల కేంద్ర నిధులు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మెరుగైన వైద్యం అందించడంతో పాటు, నిర్వహణలోని పనితనానికి గాను గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్ క్వాస్ సర్టిఫికెట్ శుక్రవారం లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ నుండి ఎన్ క్వాస్ సర్టిఫికెట్ నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ధ్రువపత్రం అందింది. కేంద్ర బృందం గత సంవత్సరం డిసెంబర్‌న లింగన్నపేట ఆస్పత్రిని సందర్శించింది. ఆస్పత్రిలో ఫార్మసీ, ఓపీడీ, ఓటీ, ల్యాబ్, నేషనల్ ప్రోగ్రాం, ఐపిడి వార్డ్‌లలో అందిస్తున్న సేవలకు గాను ఎన్‌క్వాస్ సర్టిఫికెట్‌ను అందచేశారు. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్సీ) నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకుంటే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్‌లభిస్తుంది. దీనికి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. ఆసుపత్రి అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రతి సంవత్సరం రూ. 3లక్షల చొప్పున రూ. 9లక్షలు రానున్నాయి. తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంపూర్ణ సహకారం, నిరంతర పర్యవేక్షణతో ఇప్పటి వరకు జిల్లాలోని 7 పీహెచ్‌సీలకు , ఒక ఏరియా ఆసుపత్రికి ఎన్ క్వాస్ లభించినట్లు జిల్లా ఉప వైద్యాధికారి రజిత తెలిపారు. మూడేళ్లలో ప్రభుత్వం నుంచి తొమ్మిది లక్షల రూపాయలు అదనంగా రానున్నాయి. తద్వారా పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే సౌలభ్యం కలగనుంది. లింగన్నపేట ఆస్పత్రికి ఎన్ క్వాస్ గుర్తింపు పొందినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఎన్ క్వాస్ సర్టిఫికెట్ పొందడంపై ఆస్పత్రి సీహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమేష్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఉమ, క్వాలిటీ కంట్రోల్ అధికారి విద్యాసాగర్‌లు ఆస్పత్రిలో పనిచేసే హెల్త్ సూపర్‌వైజర్, ఎమ్ఎల్‌హెచ్‌పీ. ఏఎన్ఎమ్, ఆశాలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సంరద్భంగా సీహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ప్రోత్సాహం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు సహకారంతో ఎన్ క్వాస్ సర్టిఫికెట్ పొందినట్లు పేర్కొన్నారు.

## గావ్ చలో గర్మేపుచో

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మండల కేంద్రమైన ఎండపల్లిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గావ్ ఛలో బస్తీ చలో కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి మోదీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో భారతదేశంలో చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ మోదీ సర్కారే రావాలని ప్రచారం చేయడం జరిగింది. ఇందులో బిజెపి జిల్లా నాయకులు కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు, బిజెపిపార్టీ మండల అధ్యక్షులు రావు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి మంచికట్ల రవి, గ్రామశాఖ నాయకులు సామాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రాయిల్ల నాగరాజు, కార్యకర్తలు, కిరణ్, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కేసులు పెట్టించాడన్న కక్షతోనే వెంకటరమణ హత్య

**నిందితుడు రఘు అరెస్ట్**

కోరుట్ల, ప్రభాతవార్త




అనుమల్ల వెంకటరమణ అనే వ్యక్తి వాసాల రఘు అనే వ్యక్తిపై కేసులు పెట్టించాడన్న నేపంతో వెంకటరమణపై కక్ష పెంచుకొని హత్య చేసినట్లు కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని అర్బన్‌కాలనీలో గురువారం సాయంత్రం అనుమల్ల వెంకటరమణను హత్య చేసిన నిందితున్ని పోలీసులు అరెస్ట్ చూపారు. సీఐ వివరాల ప్రకారం అనుమల్ల వెంకటరమణ హత్యకు గురికాగా రమణ భార్య అనుమల్ల పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టి రమణను హత్య చేసిన రఘును పట్టుకున్నామన్నారు. రమణ హత్యకు కారణం మృతునికి, నిందితునికి గతంలో పాత కక్షలు ఉండడం వల్ల నిందితుడు రఘుపై గతంలో కేసులు పెట్టించాడని, మృతుడు నిందితుని కుటుంబం గురించి, నిందితుని తల్లి గురించి తప్పుగా మాట్లాడుతున్నాడని కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలోనే వెంకటరమణను కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. రఘును తన ఇంటి వద్ద పట్టుకుని హత్యకు ఉపయోగించిన కత్తితో పాటూ ద్విచక్రవాహవాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## మెడికల్ కిట్లు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీఆర్టీయూ కోరుట్ల మండల శాఖ, ఎంఎస్‌బాడీ.కామ్ వారు సంయుక్తంగా మండలంలోని 10పాఠశాలలకు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనాథరెడ్డి, బోయినిపల్లి ఆనంద్‌రావు, మండలాధ్యక్షుడు అబ్దుల్ వాజిద్, కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సర్తాజ్ అహ్మద్, మహిళా ఉపాధ్యక్షురాలు సురేఖ, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## జువ్వాడి పుత్రిక వివాహానికి సీఎంకు ఆహ్వానం

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు- రజని కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి వివాహా ఆహ్వానపత్రికను అందజేశారు.



# వృద్దుల ఆత్మహత్యలపై విచారణ జరుపాలి

### సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో వృద్దులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డ వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వృద్దుల ఆత్మహత్యలు అభద్రత నివారణ అన్న అంశంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు.సమావేశంకు ముందుగా మాజీ ప్రధాని పివి నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం



చేశారు.అనంతరం అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యలు వంటి బాధకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్దులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొంత మందికి కౌన్సిలింగ్ చేస్తున్నామని అన్నారు.సీనియర్ సిటిజెన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాం గం అత్యవస రమని తమ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి సీతక్కల దృష్టికి తీసుకు పోయామ న్నారు.వారు సాను కూలంగా స్పందిం చారన్నారు.ఈ సమావేశంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లాప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు పిసి హన్మం తరెడ్డి, బొల్లం విజయ్,ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, కొయ్యడ సత్యనారాయణ, సీనియర్ న్యాయ వాది పి.సతీష్ రాజ్, మానాల కిషన్, సింగం గంగాధర్, భూమయ్య, నక్క ఇంద్రయ్య, కండ్లే గంగాధర్, దుబ్బేశం,సయ్యద్ యూసుఫ్, ఎండి ఎక్బాల్,గంగారెడ్డి,కన్నాపురం సుధాకర్, సంజీవరావు,వీరేశం,పబ్బా శివానందం, రాజ్ మోహన్, లక్ష్మినారాయణ, ఎండి సైఫోద్దిన్, మురళి,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాద్యాయులకు ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి

### వేసవి సెలవుల్లోనే బదిలీలు,పదోన్నతులు చేపట్టాలి ఎస్టీయు జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం తీర్మానం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదు లక్షల పైబడి ఉద్యోగ ఉపాద్యాయులకు రాష్ట్ర రాజధానిలో అన్ని విభాగాలతో కూడిన ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు ) జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది.శుక్రవారం స్థానిక విద్యానగర్‌లోని ఎస్టీయు భవన్ లోజిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీంధర్,జిల్లా ప్రధానకార్యదర్శి బైరం హరికిరణ్ పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వంలో ప్రధాన భాగమైన ఉద్యోగ ఉపాద్యాయులకు ఏదైనా దీర్ఘకాలిక, అత్యవసర అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇహెచ్ ఎస్ పథకం పూర్తిగా ఫెయిల్ అయిందని అలాగే మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యంలో 20 ఏళ్ల క్రితం మెడికల్ బోర్డు రూపొందించిన ఖర్చుల నిబంధనల పట్టికనే ఇంకా ఇప్పటికీ పరిగణనలోకి తీసుకుంటూ ఉద్యోగికి వైద్య ఖర్చులు చెల్లిస్తు న్నారని ఇది ఎంత మాత్రం సరిపోదని వారు వివరించారు.పాత పెన్షన్ విధానం పునరు



ద్ధరించాలని,పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలు, పిఆర్సీ బకాయిలు ఈ ఫిబ్రవరీ మాసంలోనే చెల్లించాలని కోరారు.ఈ వేసవి సెలవుల్లోనే నిలిచి పోయిన బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా నాయకులు బండి శ్రీనివాస్,మేకల ప్రవీణ్,శివ రామకృష్ణ,గంగాధర్,తిరుపతిరెడ్డి,నరేష్,కృష్ణ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### పట్టణంలోని చివరి వార్డులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం వేసవిలో నీటి కొరత లేకుండా కృషి చేస్తాం ముున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘం అధ్యక్షులు గోలి శ్రీనివాస్,అధ్యక్షతన శుక్రవారం ఫిబ్రవరీ 2024 మాసం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో గతంలో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ జగిత్యాల పట్టణంలో రాబోయే సీతారాముల కళ్యాణం నిమిత్తం రూ.10.80 లక్షలు,శివరాత్రి నిమిత్తం రూ.11.40 లక్షలు,వేణుగోపాల స్వామి బ్రహ్మో త్సవాలు నిమిత్తం రూ.4.49 లక్షలు, రంజాన్ నిమిత్తం రూ.13.70 లక్షలు కేటాయించడం జరిగింది.అలాలే వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి బోర్ రిపేర్లు,నీటి సరఫరా మరమ్మత్తులు నిమిత్తం రూ.6.00 లక్షలు కేటాయించడం జరిగింది.పట్టణంలోని అన్ని వార్డుల్లో వాటర్ లీకేజిలు కనిపెట్టి అట్టి వాటిని వెనువెంటనే అరికట్టుటకు అధికారులను



ఆదేశించడం జరిగింది.ఈ సమావేశంలో 16 అజెండా అంశములు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షులు వారి దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది.ఇట్టి సమావేశంలో గౌరవ కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ పి.అనిల్‌బాబు,మున్సిపల్ ఇంజనీర్ ఆర్.యాదగిరి,టిపివో శ్రీనివాస్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్‌తేజ, అనిల్, జెఎవో, గణేష్,మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూడూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*

రాష్ట్రప్రభుత్వం ఈనెల 7 నుండి 15 వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని పూడూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ భాష ఫ్రైడే డ్రైడే కార్యక్రమం గురించి వివరించి తగిన జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిపివో దేవరాజ్,మండల ఎంపిడివో పద్మజ,పూడూర్ గ్రామ ప్రత్యేక అధికారి అర్డబ్ల్యూ ఏఈ మణిదీప్,ఎంపివో ప్రవీణ్,మాజీ తాజా సర్పంచ్ కవిత,మాజీ ఉపసర్పంచ్ బండ లింగారెడ్డి పంచాయతీ కార్యదర్శి మోహన్‌రెడ్డి,మండల ఆరోగ్య అధికారి,సిహెచ్‌వో రాజశేఖర్, సిఎ పద్మ, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, వివోఏలు మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురిలో దోమల బెడద తీవ్రంగా ఉందని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్లపై పశువులు రోజు సంచరిస్తుండంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని ఇట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెవైఎం నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.దోమలు అధికంగా ఉండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,దోమల నివారణకు ప్రతివీధిలో ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని వినతపత్రంలో కోరారు.ఇదిలా ఉండగా కుక్కల బెడదతో చిన్న పిల్లలు, మహిళలు,భయాందోళనకు గురవుతున్నారని కుక్కల బెడద నివారణ కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్, బిజెపి, బిజెవైఎం నాయ కులు బెజ్జారపు లవన్,పిల్లి శ్రీనివాస్,బండారు లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, పల్లెర్ల సురేంధర్, సత్యనారాయణ, మూర్తి పాల్గొన్నారు.

## భారతదేశ కీర్తిని దశదిశలా చాటిన మాజీ ప్రధాని పివి నరసింహారావు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



భారత ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పివి బహుభాష కోవిదుడని గొప్ప పరిపాలన దక్షుడని శాసనసభ్యునిగా,పార్లమెంట్ సభ్యునిగా ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులు నిర్వహించి పదవులకు వన్నె తెచ్చారని,మచ్చలేని జీవితాన్ని గడిపారని ప్రశంసించారు.నాడుమైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపి తన రాజకీయ చాణక్యత ప్రదర్శించారని అన్నారు.నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టించారని నాడు పివి తీసుకున్న నిర్ణయాల వల్లనే నేడు అభివృద్ధి సాధ్యం అవుతోందని గుర్తు చేసుకున్నారు.పివి తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విషయంలో ప్రవేశపెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఎన్నో పెట్టుబడులు వచ్చాయని,తద్వారా కోట్లాదిమందికిఉపాది అవకాశాలు వచ్చాయని అన్నారు.పివి లేని ఆధునిక భారతదేశాన్ని మనం ఊహించుకోలేమని పేర్కొన్నారు.ఇది మొత్తం ప్రపంచమే గర్వించదగ్గ నేత అని కొనియాడారు.పివికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చెప్పు చూపించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని జగిత్యాల జిల్లా రెడ్డి జనసంక్షేమ సంఘం తరపున స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎ.శైలేంధర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయంలో వేలం పాటలు



ఓదెల, ప్రభాత వార్త:
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో టెంకాయలు, గుమ్మడికాయలు, పసుపు, కుంకుమ, అగర్‌బత్తి, కిరాణం, పూజా సామాగ్రి, పేలాలు, పుట్నాలు, వంట చెరకు, వెహికల్ పార్కింగ్, కూల్ డ్రింక్స్, పూల దండలు, టెంకాయ ముక్కలు ప్రోగు చేసుకునుటకు, తల్లి ఆరాధన కు తేది 3 మార్చి 2024 నుండి 2 మార్చి 2025 సంవత్సరంకు గాను అమ్ముకొను హక్కు కొరకు బహిరంగా వేలం పాటలు ఆలయ ఈవో బి. సదయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి, అలాగే ధర్మకర్తల సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించగా టెంకాయలు, గుమ్మడికాయలు, పసుపు, కుంకుమ, అగర్‌బత్తి అమ్ముకొను హక్కు కొరకు 5,29,000 రూపాయలతో పచ్చిమట్ల సునీల్ కి, కూల్ డ్రింక్స్ అమ్ముకునే హక్కు కొరకు 1,63,000 రూపాయలతో మాటేటి సందీప్ కి పూలు, దండలు 4,65,000 రూపాయలకు చింతం రాజయ్య, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు కొరకు 1,72,000 రూపాయలతో నేదురు బాలయ్య, అలాగే కిరాణం, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు కొరకు టెండర్ బాక్స్‌లో ఒకటే షీల్డ్ కవర్ వేయడంతో ఆ షీల్డ్ కవర్ నాగపురి రవి వేశారు. బహిరంగ వేలంలో షీల్డ్ కవర్ విప్పగా 10,56,326 రూపాయల విలువ ఉందని టెండర్ బాక్స్‌లో ఒకరే వేయడంతో దీనికి సంబంధించిన టెండర్ ను పూర్తి చేయలేదని ఈ విషయాన్ని ఆలయ ఈవో ను వివరణ అడుగగా ఈ విషయాన్ని పై అధికారులకు తెలుపగా నిలుపుదల చేయాలని అధికారులు తెలిపారు. అలాగే పేలాలు, పుట్నాలు, వంట చెరుకు, వెహికిల్ పార్కింగ్, తల్లి ఆరాధన అమ్ముకొను హక్కు కొరకు బహిరంగ వేలం పాటలో ఎవరు పాల్గొనలేదని ఆలయ ఈవో సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య, ఆలయ కమిటి ధర్మకర్తలు బత్తుల రమేష్, డాక్టర్ కె. సతీష్, మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, రాపర్తి మల్లేష్, కర్రె కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్, భాస్కర్, రాజయ్య టెండర్ లో తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :
జిల్లాలో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలుపై సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ డీఎఫ్ఓ శివరాం ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనపథకం అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ కులవృత్తులను లాభదాయకంగా మార్చడం, కులవృత్తి చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈపథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, రేషన్‌కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్ లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జతచేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఈడీ కార్యాలయంలోని కామన్ సర్వీస్ సెంటర్స్ వెబ్‌సైట్ నందు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నరసింహామూర్తి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డీఆర్‌డీవో సంపత్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిని పుష్పలత పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్యతో పాటు చక్కటి క్రమశిక్షణ, వినయ విధేయతలతో పాటు సమయ పాలన అలవర్చుకున్నప్పుడే జీవితంలో మంచి గుర్తింపు పొందుతామని, పదిమందికి ఆదర్శంగా ఉండాలని ముఖ్యఅతిథి ఎలక్ట్రిసిటి అదనపు డివిజన్ అధికారి దురిశెట్టి మనోహర్ ఆచారి విద్యార్థులకు హితబోధన చేశారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రావులపల్లి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు గత సం.లో మంచి ఫలితాలు సాధించి జాతీయ, రాష్ట్రస్థాయి పోటీపరీక్షల్లో ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా మంచి ర్యాంకులు సాధించారాని వారి మాదిరిగానే ఈ సం. కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. డివిజన్ స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు రెండవ సం. నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఎలక్ట్రికల్ అదనపు డివిజన్ ఆధికారి మనోహర్ ఆచారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీ.పి.టీ.ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి రమేష్

నడికూడ,ప్రభాతవార్త:
టీపిటీఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని నడికూడ మండలంలోని వివిధ పాఠశాలలను రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి,రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ సందర్శించి ఉపాధ్యాయులను కోరారు.

ప్రభుత్వ విద్యారంగం నిరాదరణకు గురైనదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభల్లో సమకాలిన రాజకీయ ఆర్థిక అంశాలపై మరియు అంతరాలు లేని విద్య కోసం చర్చించడం జరుగు తుందని అన్నారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో పాఠశాలలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## గృహలక్ష్మి కోసం వివరాల సేకరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన గృహలక్ష్మి పథకంలో భాగంగా శుక్రవారం అధికారులు వివరాలు సేకరించారు. మండలంలోని యామాపూర్ గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థుల వివరాలను అధికారులు స్వీకరించారు. ఇంటింటికి తిరిగి కరెంట్ యూనిట్లు 200లోపు ఉన్నవారికి ఉచిత కరెంట్ ఇవ్వడం కోసం వివరాలు సేకరించారు. ఈ కార క్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాస సంజీవ్‌కుమార్, ఎంపిటిసి బోర్గం వవేవర్ధని మహేష్, తలారి ఆనంద్, ఏలేటి జనార్ధన్, రాగులు గణేష్, గంగాధర్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎస్సైగా కిరణ్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లాల్లో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో మల్లాపూర్ ఎస్సైగా కిరణ్‌కుమార్‌కు ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. కాగా మల్లాపూర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నవీన్‌ను కథలాపూర్‌కు బదిలీ చేయగా కథలాపూర్ ఎస్సైగా పనిచేస్తున్న కిరణ్‌కుమార్‌ను మల్లాపూర్‌కు బదిలీ చేశారు.

## కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆర్థికసహకారంతో ఫిన్టెక్ విప్లవం-డిజిటల్ యుగంలో ఆర్థిక సేవలను పునర్నిర్మించడం అంశంపై మార్చి 27, 28న రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహించడానికి కేయూ వీసీ ప్రొ.తాటికొండ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.హనుమంతు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.రాజు, సెమినార్ డైరెక్టర్ మాదాసి కనకయ్య, అధ్యాపకులు సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేష్, డా.సునీత, డా.శ్రీవాస్తవ, డా.శ్రీనివాస్, డా.రజని, డా.సురేష్, డా.కాలూరి సోమశేఖర్, డా.ఎం.గిరిప్రసాద్, కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ సరళదేవి, పీఆర్వో ఆదిరెడ్డి, అధ్యాపకులు డా.చిర్ర రాజు, డా.ఫిరోజ్‌పాషా, డా.టి.శేషు, డా.భాస్కర్, డా.పి.రమేష్, డా.మామిడి లింగయ్య, డా.ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి

### -16న ఏఐటీయుసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :
ఎన్‌హెచ్‌ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ జిల్లాకేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వైద్యాధికారులకు ఏఐటీయుసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎన్‌హెచ్‌ఎం ఆల్క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి.యాకూబ్, ఏఐటీయుసీ జిల్లా సమితి సుమలత, స్టాఫ్‌నర్సులు సుమలత, అర్చన, సుష్మ, కళ్యాణి, అర్బన్‌హెల్త్ సెంటర్ ఏఎన్‌ఎంలు విజయలక్ష్మీ, జయలక్ష్మీ, విజయ శ్రీలత, శారద పాల్గొన్నారు.

# ఘనంగా మాఘమాస జాతర













**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానేరువాగులో గంగ భవాని జాతర,మడేశ్వర జాతర, మిడ్ మానేరు కరకట్ట వద్ద రామప్ప రామలింగేశ్వర జాతర శుక్రవారం ఘనంగా జాతర సాగింది. మానేరు వాగులోని గంగమ్మ ఆలయం వద్ద గంగ భవాని,మడేలేశ్వర స్వామి, రామలింగేశ్వర దేవలయంలో రామప్ప కళ్యాణం అంగరంగా వైభవంగా అలయ కమిటి సభ్యులు ఘనంంగా నిర్వహించారు.పార్వతీపరమేశ్వరులను, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్,అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజి ఎంపి వినోద్ కుమార్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, గుడూరి ప్రవిణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ అలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.జాతరలో దుకాణలతో ప్రత్యేక శోభ సంతరించుకొంది. జాతరలో భక్తి శ్రద్దలతో స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

# మరమ్మత్తుల పేరిట ప్రజాధనం వృధా

## హరితహారంలో అవినీతిపై విచారణ చేపట్టాలి

## కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య డిమాండ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాపాలనలో ఖర్చు చేసిన ప్రతిరూపాయి లబ్దిదారునికి చేరాలని అవినీతి జరుగకుండా చూడాలని సానిటేషన్ విభాగం నందు మరమ్మత్తుల పేరిట ఖర్చులు,హరితహారంలో అవినీతిపై విచారణ చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య డిమాండ్ చేశారు.జగిత్యాల మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య మాట్లాడుతూ జనవరి 2024 నందు ఆదాయ,వ్యయములు ఈ ఎజెండా నందు ఎందుకు పొందుపర్చలేదు.తక్షణమే సభ్యులందరికీ తెలియజేయాలని,జగిత్యాల మున్సిపాలిటీలో సానిటేషన్ అధ్వానంగా తయారయింది.కేవలం కొన్ని ప్రధాన రోడ్లు మినహా,అన్నివార్డుల యందు సానిటేషన్ బిల్లుల కొరకు మాత్రమే సానిటేషన్ విభాగం ఉంది.నూతన వాహనాలు కొన్ని సంవత్సరం కూడా కాలేదు.వాహనాల మరమ్మతుల పేరున కొన్ని లక్షల రూపాయల బిల్లులు పెంచుతూ వాహనాల డ్రైవర్లకు సంబంధం లేకుండా ఒక టెక్నికల్ సెక్షన్ విభాగం ఉన్నప్పటికిని సానిటేషన్ విభాగంలోని ఉద్యోగులు మరమ్మత్తులు చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.దీనిపై పూర్తిగా విచారణ జరపాలని,హరితహారం బాధ్యత ఎవరు నిర్వహిస్తున్నారో హరితహారంలో జరిగే ట్రాక్టర్ల డీజిల్ ఎవరి ద్వారా పోస్తారో దాని పూర్తి వివరాలు లాగ్బుక్లు కౌన్సిలర్లు తెలియజేయాలని అనేక సందర్భాల్లో చెప్పినా వినిపించుకోవడం లేదు.హరితహారంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని దినపత్రికలు దృష్టికి తీసుకువచ్చినా చాలా భాధకరం.ప్రజాపాలన కొరకు ప్రభుత్వం మున్సిపాలిటీకి ఎన్ని నిదులు కేటాయించినారో తెలియజేయకపోవడం ఖర్చులు మాత్రం రూ.6,81,073/- ఖర్చు చేసినట్లు ఎజెండాకు తెచ్చినారు.భోజనాలు,టిఫిన్లు ఇతరత్రా స్టేషనరీకి అధిక రేట్లు పెట్టి బిల్లులు చూపించినారు.ఇట్టి దానికి సంబంధించిన వాస్తవ ఖర్చులు మాత్రమే ఇవ్వాలని కమీషనర్‌ను కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.వచ్చే శివరాత్రి,శ్రీరామనవమి రంజాన్ కొరకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు అవినీతి లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహా అవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాజి ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ శుక్రవారం అవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట సూర్పితో తెలంగాణ సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మాజి టెక్‌టైల్స్ చైర్మన్ గుడూరి ప్రవిణ్,చీటి నర్సింగరావు,అక్కరాజు శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ దేవదాస్,నాయకలు తదితరులు పల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## తెలంగాణ ముద్దుబిడ్డ పివి నరసింహా రావుకు అరుదైన గౌరవం



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేటు దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలుగు బిడ్డ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారత రత్న రావడం హర్షనీయం అన్నారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు పివికి భారత రత్న రావడం తెలంగాణ ప్రజలకు చాలా గర్వంగా ఉందని అన్నారు. అదే విధంగా అసెంబ్లీలో బడ్జెట్ సమావేశంలో 6 గ్యారంటీలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల మీద అరగంట సేపు మాట్లాడుతూ.... 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని, కానీ నేను సిఎం అయిన తర్వాత ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేరుస్తానని, ఉద్యమకారులకు అండగా పెద్దన్నయ్య గా ఉంటానని తెలియజేసినందుకు ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్ర లక్ష్మారెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, భగవాన్ రెడ్డి, గోపు కుమార్ రెడ్డి, కర్క మోహన్ రెడ్డి, బండారి చంద్రయ్య, జంగం కొమురయ్య, లక్కం సారయ్య, దేవుడి రాజరెడ్డి, యాకయ్య, గుండేటి శ్రీకాంత్, గడ్డం బన్ని తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళను వివస్త్ర చేసి దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..

**–ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి..**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ఇటివల కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను వివస్త్రను చేసి కంట్లో కారం కొట్టి గ్రామంలోని నడిబజారులో అందరూ చూస్తుండగానే చెట్టుకు కట్టేసి తీవ్రంగా కొట్టిచిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే విదంగా ఒక దళిత మహిళను వివస్త్రను చేసి ధారుణంగా కొట్టిన దుర్మార్గపు చర్యను తీవ్రంగా ఖండించారు. గ్రామానికి వలస వచ్చి బ్రతుకుతున్న వారిపై దాస్టీకంగా దాడిచేసి,ఇంతటితో ఆగకుండా మరో గ్రామానికి తీసుకెళ్లి మహిళను చెట్టుకు కట్టెసి కొట్టి ఇంత అరాచకానికి పాల్పడిన ఇప్పటి వరకు బయటికి రాకుండా చేస్తూ,ఈ సంఘటనపై కేసు నమోదు కాకపోవడం బాదాకరం అన్నారు.ఈ సంఘటనను సుమోటగా తీసుకొని నిందితులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి బాదిత మహిళకు అండగా నివాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకుంటే బాదిత మహిళకు న్యాయంజరిగే వరకు అంబేద్కర్ సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు..

# భక్తజన సంద్రంగా.. మాఘమాస్య జాతరలు





- మామిడిపల్లి,నాగారంలో పోటెత్తిన భక్తులు
- స్వామి వార్లను దర్శించుకున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- యాభైవేల వరకు భక్తుల దర్శనం
- మామిడిపల్లిలో సౌకర్యాల ఏర్పాట్ల పై ఆలయాధికారులు విఫలం
- మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక భక్తుల ఇక్కట్లు
- అధికారులతో గొడవకు దిగిన దుకాణదారులు
- ఉచిత దర్శనం కోసం భక్తుల అవస్థలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలంలో జరిగిన మాఘమాస్య జాతరంతా భక్తజనసంద్రమైంది. వేములవాడ ప్రముఖ పుణ్యక్షేత్రమైనా శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైనా మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో మాఘమాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్,సిరికొండ, చీమన్‌పల్లి, గిరిజన తండాలతో పాటు రుద్రంగి, చందుర్తి,కోనరావుపేట,వేములవాడ,సిరిసిల్లల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. ఈ జాతరకు దాదాపుగా యాభైవేల వరకు భక్తులు వచ్చారని ఆలయాధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకోని, భక్తులకు చేసిన ఏర్పాట్ల పై ఆలయాధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటగా ఆలయాధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మామిడిపల్లికి జాతరలో దుకాణదారులకు స్థలం కేటాయించడంలో అధికారులతో యజమానులు గొడవకు దిగారు. గుడిముందు కాకుండా చెట్ల వద్ద స్థలం కేటాయించడంతో భక్తులు అటువైపు రాకపోవడంతో గిరాకీ కాలేదని,ఈ రోజు వచ్చిన కొందరికి గుడి ముందు దుకాణాలు కేటాయించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా భక్తులకు కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు అవస్థలు పడ్డారు. కుటుంబసమేతంగా ఎడ్లబండి వచ్చిన భక్తులకు వంటు చేసుకునేందుకు చెట్ల కింద దుకాణాలను ఏర్పాటుచేయడంతో భక్తులు దుమ్ములో వంటలు చేసుకున్నారు. కాగా ఏర్పాట్ల పై నిర్లక్ష్యం చేసిన అధికారుల పై భక్తులు మండిపడ్డారు. చేశారు.నాగారం గ్రామంలోని శ్రీ కొదండరామస్వామి ఆలయంలో భక్తులు పోటేత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్‌ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని,అందులో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాత్రలను వినియోగించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ధర్మారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మాఘమాస్య జాతరలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ పర్యవేక్షణలో చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై డి.అంజనేయులు చర్యలు తీసుకున్నారు.

**స్వామి వార్లను దర్శించుకున్న ప్రముఖులు...** కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి,నాగారం, ధర్మారం గ్రామాల్లో శుక్రవారం జరిగిన మాఘమాస్య జాతరలో స్వామి వార్లను ప్రముఖులు మాజీ ఎంపీ వినోద్‌కుమార్,జడ్పీ చైర్‌పర్సన్ అరుణ,ఎంపీపీ చంద్రయ్య, వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరిసింహారావు, డీపీఆర్వో మామిండ్ల దశరథం,తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు, నాయకులు మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, బండనర్సయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, గంగాధర్, నాగండ్ల భూమేష్, శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఉన్నారు.

## ప్రధాన మంత్రి ఉచిత గ్యాస్ ప్రజలందరూ పొందాలి

- 42 కోట్లతో నరేంద్ర మోడీ అందజేస్తున్నారు
- ప్రజలకు కార్పొరేటర్లు అవగాహన పరచాలి
- ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అతి తక్కువ ధరకే గ్యాస్ సరఫరా
- అడ్డంకులు వేస్తున్న ప్రైవేట్ గ్యాస్ ఏజంట్లు
- బిజెపి సీనియర్ నాయకుడు కాసిపేట లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు ఉచితంగా వంట గ్యాస్ అందించాలనే సదుద్దేశ్యంతో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ ప్రజలకు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా పథకం ప్రవేశ పెట్టారని బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 42 కోట్ల రూపాయలు వెచ్చించి, ప్రత్యేకంగా ఒక గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ఆర్ఎఫ్‌సిఎల్ (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) కర్మాగారంకు సరఫరా జరుగుతున్న గ్యాస్ పైప్ ద్వారా కాకినాడ, వైజాగ్ నుంచి గ్యాస్ సరఫరా జరుగుతుందని, అందులో నుంచి ప్రత్యేకంగా ఈరెండు జిల్లాలోని ప్రజలకు వంట గ్యాస్ ఉచితంగా కనెక్షన్ ఇచ్చి గ్యాస్ సరఫరా చేసి, ఎంత గ్యాస్ వినియోగించుకుంటే అంతే ఛార్జీలు వేస్తూ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వంట గ్యాస్ ఇప్పించాలని ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. ఇందు కోసం ఐఓసిఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) ద్వారా ఇంటింటికి గ్యాస్ సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకం రూపొందించారు. అయితే ఈ గ్యాస్ కనెక్షన్ ముందుకు జరగకుండా ప్రైవేట్ గ్యాస్ ఏజంట్లు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని నాయకులు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఈ గ్యాస్ కనెక్షన్ సౌకర్యాలు తెలియపరచాలని ఆయన కోరారు. ప్రజలకు అతి తక్కువ ధరకు కేవలం రెండు, మూడు వందల రూపాయలకే ఈ గ్యాస్ సరఫరా జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని కాసిపేట లింగయ్య కోరారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెల్లడి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్,టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి,వలస కార్మికుల నాయకురాలు సిస్టర్ లీజి జోసెఫ్ శుక్రవారం ఉదయం జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఈ బడ్జెట్‌లో గల్ఫ్ సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి డి.శ్రీధర్‌బాబులను కలిసి గల్ఫ్ సంక్షేమం అంశాన్ని వారి దృష్టికి తీసుకెళతానని జీవన్‌రెడ్డి అన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు విషయం ఇది వరకే సిఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## కొండగట్టులో రాత్రివేళ భక్తులకు
## ఏర్పాట్లను పరిశీలించిన ఈవో వెంకటేష్




**మల్యాల, ప్రభాత వార్త:** నిత్యం రద్దీగా ఉండే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మేడారం సమ్మక్క జాతర నేపథ్యంలో వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వెంకటేష్ స్వయానా రాత్రి వేళలో కూడా ఆలయ పరిసరాలను పరిశీలించి తగు ఏర్పాట్లను చేపడుతున్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమ, మంగళవారాలలో మేడారం వెళ్ళే భక్తులతో పాటు సాధారణంగా కొండగట్టు వచ్చే భక్తులతో ఆలయ పరిసరాలని రద్దీమయం కావడంతో పాటు రాత్రివేళ లో కూడా కొండగట్టుకు వేల సంఖ్యలో భక్తులు చేరుకుంటున్నందున ఈ మేరకు ఆలయ ఈవో వెంకటేష్ రాత్రి వేళలో కూడా స్వయానా ఆలయ పరిసరాలలో భక్తులు ఉంటున్న ప్రాంతాలకు వెళ్ళి అక్కడ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈనెల 24 వరకు మేడారం సమ్మక్క జాతర ఉన్నందున కొండపైన గదుల వసతి కొరత ఉండడం మూలంగా భక్తులు ఆరు బయటనే సేద తీర్చడం వల్ల వారికి ఎలాంటి ఇక్కట్లు కలగకుండా ఈవో వెంకటేష్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## యువతకు పోటీ పరీక్షల
## మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

- అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రంథాలయాల్లో యువతకు ఉపయోగ పడే విధంగా పోటీ పరీక్షల మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థకి సంబంధించిన 2023-24 అంఛనాలు, పద్దుల వారీగా అయిన నిఖర ఖర్చులు, 2024-25 సంవత్సరానికి గాను పద్దుల వారీగా అంఛనావ ఏసిన ఆదాయ వ్యవయాలను సభ్యులతో చర్చించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మెంబర్ కన్వీనర్, కార్యదర్శి ఎవియన్ రాజు, సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి.అయూబ్ ఖాన్, వయోజన విద్య ఉప సంచాలకుల తరుపున వారి ప్రతినిధి, జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్దేశిత సమయంలో
## ప్రజా పాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత సమయంలో ప్రజా పాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లిలోని 13వ వార్డులో జరుగుతున్న మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులలో వివరాలను క్షేత్ర స్థాయిలో ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, 13వ వార్డు కౌన్సెలర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## సామాజికోద్యమకారుల కరదీపిక కెవిపిఎస్ డైరీ

- డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** 26 ఏళ్ల కెవిపిఎస్ సామాజికోద్యమ ప్రస్థానంలో డైరీ ప్రచురించడం వల్ల అది సామాజికోద్యమకారులకు కరదీపికగా ఉంటుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో కెవిపిఎస్ 2024 సంవత్సరం డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. మొట్టమొదటి డైరీని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్‌కు అందించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ మహానీయుల జీవిత ముఖ్య ఘట్టాలు, రాజ్యాంగం కల్పించిన చట్టాలు, జీవోలు ప్రచురించి, సామాజికోద్యమకారుల చేతుల్లో ఒక కరదీపికగా ఈ డైరీ ఉంటుందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులున్నారు.



# పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి





**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** గ్రామ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం చొప్పదండి మండలం రుక్మాపూర్, కొలిమికుంట గ్రామాలలో, కరీంనగర్ రూరల్ మండలం చామన్ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే ను పరిశీలించారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శత శాతం టాక్స్ కలెక్షన్ జరగాలని, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కొలిమిగుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. చిన్న పిల్లలను ఎప్పుడు వారి చేతులు పట్టుకుని పైకి లేపకుడదని, కలుగుతాయని, వారిని జాగ్రత్తగా పైకి లేపాలని పేర్కొన్నారు. పిల్లలతో మాట్లాడుతూ.. వారికి ఇస్తున్న ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అంగన్వాడీ సెంటర్లోని పిల్లలకు ఆడుకోవడానికి ఇస్తున్న ఆట వస్తువులను, స్టాకు వివరాలను గురించి వాకబు చేశారు. అనంతరం చొప్పదండి శివారులోని కెనాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న 100 రోజుల పనులను పరిశీలించారు. చివరగా కరీంనగర్ రూరల్ చామన్పల్లి గ్రామంలోని నర్సరీ కంపోస్ట్ షెడ్డును పరిశీలించి నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డీఆర్డీఓ శ్రీలత, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీఓలు స్వరూప, దివ్య దర్శన్‌రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్ట్, వైద్య అధికారులతో సమీక్షించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని, దీనికి గల కారణాలు, దీనిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్లతో కలెక్టర్ సూచించారు. సాధారణ ప్రసవాలతో వచ్చే లాభాలపై గైనకాలజిస్టులు వీడియో రూపొందించాలని, మహిళల్లో అనిమియా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు పెంచేందుకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక వ్యూహం అనుసరించాలని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించడంలో వైద్యులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట డాక్టర్ రమాకాంత్, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు తదితరులున్నారు. సాధారణ ప్రసవాలను పెంచడంలో ఆరోగ్య కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలి... సాధారణ ప్రసవాలను పెంచడంలో ఆరోగ్య కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎం, సూపర్ వైజర్, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులతో, వైద్య అధికారులతో సమీక్షించారు. గర్భిణీ స్త్రీల ఆహారం, వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి గ్రామంలో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ఎఎన్ఎంలు, సూపర్ వైజర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ కమిటీ సభ్యులకు, పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించాల్సిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలుసమావేశానికి వచ్చే విధంగా చూడాలని అన్నారు. రెవెన్యూ రికార్డు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 124 ఉండగా, 74 కేసులకు డబ్బులు చెల్లించారని, మిగతా 53 కేసులకు సంబంధించి త్వరలో డబ్బులు చెల్లించాలని అన్నారు. తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి, సభ్యులందరూ విధిగా హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి, గోదావరిఖని ఏసీపీలు ఎడ్ల మహేష్, శ్రీనివాస రావు, ఎస్‌ఈ ఎన్‌పిడిసిఎల్, జిల్లా మత్స్య శాఖ అధికారి భాస్కర్, కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఎస్.రాజ్‌కుమార్, వై.రాజ్‌కుమార్, ఎన్‌జిఓ సభ్యులు కె.రాజగోపాల్, ఎస్.రాజయ్య, రెవెన్యూ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగేశ్వర్, ఎన్‌డబ్ల్యూఓఎం విజయపాల్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ బి.రమేష్‌బాబు, సిబ్బంది తదితరులున్నారు.

## కరీంనగర్ వార్త

### పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల

# ఎమ్మెల్యే గంగుల హర్షం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న దక్కడం పట్ల మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించాలని గతంలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని గుర్తు చేశారు.

## జడ్పీ సమావేశం వాయిదా




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరు కానుందన సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ తెలిపారు.

### రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

# అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదీన హన్మకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలకు చెందినటువంటి నిఖిల్ సింగ్ సోహాన్, జి.మనివందు, సిహెచ్.శ్రీధర్‌రెడ్డి, పి.మణికంఠ, ఎస్.ముఖేష్‌లు అండర్ 19 బాలుర విభాగంలో ఎంపికైన సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి, జాతీయ స్థాయికి అర్హత సాధించి సంచలనాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మోడల్ లేఅవుట్‌ను సిద్ధం చేయాలి

**- పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి**

**- సమీక్ష సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజక వర్గంలోని తిప్పాపూర్, మారుపాకలోని 32 ఎకరాల్లో మోడల్ లేఅవుట్‌ను సిద్ధం చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. వేములవాడ ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్‌తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయలంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా గ్రామాల్లో 32 ఎకరాల్లో మోడల్ లే అవుట్‌లో పూర్తి స్థాయిలో రోడ్డు, విద్యుత్, ఇతర మౌళిక సదుపాయాలు నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. ఈ లే అవుట్ కోసం భూమిని ఇస్తున్న వారికి అదే డెవలప్‌మెంట్ లే అవుట్‌లో ఇవ్వాలని, దీని కోసం ఏర్పాట్లు చేయాలని వేములవాడ ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆ స్థలం మ్యాప్‌ను పరిశీలించారు. వేములవాడ ఆర్‌డిఓ మధుసూదన్, కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- పూదరి రేణుక శివ కుమార్ గౌడ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మోహంతి బాధితుల ఫిర్యాదు మేరకు భూ కబ్జాదారులపై పెడుతున్న కేసులు అభినందనీయమని వారు కొనియాడారు. ఇలాంటి ఆఫీసర్లు ఎప్పుడో ఒక్కసారి వస్తారని, వారు చేస్తున్న పనితో ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం కలిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మోహంతి సిపిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కరీంనగర్ జిల్లాలో భూ కబ్జాదారులు చేస్తున్న కబ్జా దందాలపై ఉక్కు పాదం మోపడమే కాకుండా అమాయకులైన ఎంతో మంది బాధిత కుటుంబాలకు అండగా మేము ఉన్నామంటూ భరోసా కల్పించడం సంతోషంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కొంత మంది నాయకుల బెదిరింపులతో బాధితులు పోలీస్ స్టేషన్ కి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఆర్‌టిఐ ద్వారా దరఖాస్తు చేసుకున్న సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని, ఎవరైనా ఆర్‌టిఐ పెడితే వారిని బెదిరించడం లేక డబ్బులతో



లొంగదీసుకోవడం జరుగుతుందని, వెంటనే సిపి ఈ విషయంపై దృష్టి సారించి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ కబ్జాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రెండవ విడత దళిత బంధు సాధన కోసం కదిలిన దళిత దండు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో గల 4900 కుటుంబాలకు దళిత బంధు నిధులు మంజూరి చేసి వారివారి అకౌంట్ లలో జమ చేయడం జరిగింది. వారి వారి అనుభవాలకు అనుగుణంగా వివిధ వ్యాపారాలు పెట్టుకున్న వారికి మొదటి విడతగా రూ. 5 లక్షలు ఇవ్వగా రెండవ విడత రూ. 5 లక్షలు ఇంకా ఇవ్వాలసి ఉండే కానీ గత ప్రభుత్వం ఇస్తామం అని కాలయాపన చేసి ఎన్నికల కోడ్ రావడంతో దళిత బంధు నిధులకు బ్రేక్ వేసింది. ఇన్ని రోజులైనా ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయక పోవడంతో దళిత బంధు రెండవ విడత సాధన కోసం హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని సాయి గార్డెన్ లో దాదాపు 4వేల మంది దళిత బంధు లబ్ధిదారులతో మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజుల్లో దళిత బంధు నిధులపై ప్రభుత్వం స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో నియోజకవర్గంలోని దళితులతో శాంతియుత దీక్ష చేయడానికి పూనుకుంటుందని, రాస్తారోకోలు చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



ఎన్నికలను బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటి సభ్యులు కొలుగూరి సురేష్, మంద రాజేష్, కొలుగూరి నరేష్, రామంచ రాకేష్, గాజుల శ్రావణ్, మహేందర్, దాసరపు రాజు, నియోజకవర్గంలోని 5 మండలాల ఇంచార్జీలు, 4వేల మంది దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో గావ్ ఛలో అభియాన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గావ్ ఛలో అభియాన్ లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో బిజెపి ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రపంచ దేశాలలో ముందు వరుసలో ఉన్నారని అలాంటి నాయకునికి మళ్ళీ పట్టం కట్టే విధంగా కార్యకర్తలు, ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. అంబేద్కర్ కాలనీలో 22వ వార్డులో గురువారం సాయంత్రం పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పాల్గొని గత పది సంవత్సరాల్లో నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కలిసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు మోతే స్వామి,



కనుమల లక్ష్మీ, మైస భాగ్య, కొండ్రా సులోచన, శ్రీపతి శ్రీదేవి, ఎండి. షబానా, దీపిక, సమ్మక్క అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులతో ఈడి కోల్‌మూవ్‌మెంట్ సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్‌మెంట్ డాక్టర్ జె.అల్విన్ ఆర్జీ రీజియన్ జిఎంలతో, ఉన్నతాధికారులతో విద్యుత్ పరిశ్రమలకు బొగ్గు రవాణాకు సంబంధించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ రంగాలలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తుందని, సింగరేణి నుంచి ఉత్పత్తి అయిన బొగ్గు ఎక్కువ శాతం విద్యుత్ పరిశ్రమలకే సరఫరా చేస్తున్నామని, అయినప్పటికీ కూడా విద్యుత్ పరిశ్రమ అభ్యర్థన మేరకు సింగరేణి సంస్థ నుంచి సాధ్యమైనంత బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. త్వరితగతిన కోల్ ట్రాన్స్‌పోర్టు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్జీ 1, 2 జిఎంలు చింతల శ్రీనివాస్, ఎల్‌వి.సూర్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఓసిపి 5 పిఒ కె.చంద్రశేఖర్, ఏజంట్ చిలక శ్రీనివాస్, బి.సైదులు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్‌వీరావు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజిఎం మార్కెటింగ్ సురేందర్ రాజు, ఎస్ఈ ఈఅండ్ఎం దాసరి శ్రీనివాస్, ఇతర అధికారులున్నారు.



## పీవీకి భారతరత్న దక్కడంపై హర్షం

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ మట్టి బిడ్డ బహు భాషా కోవిదుడు మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత భారత రత్న పురస్కారం ఇవ్వడంపై ఎలిగేడు ఎంపీపీ తానువర్తి స్రవంతి మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు.



టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని పార్లమెంటులో టిఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేయడం కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి భారతరత్న ఇవ్వాలని పార్లమెంటులో టిఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేయడం కేంద్ర ప్రభుత్వం సానూకూలంగా స్పందించి భారతరత్న ప్రకటించడం పట్ల ఎలిగేడు మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు పార్టీ ప్రక్షాళ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నట్లు ఎంపీపీ తెలిపారు.

## గృహ జ్యోతి పథకంపై ఇంటింటి సర్వే

**ఎలిగేడు,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు వినియోగించుకుంటున్న వినియోగదారులకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నట్లు ప్రకటించడంతో వినియోగదారులు తెల్లరేషన్‌కార్డు,ఆధార్‌కార్డు ఫోన్ నెంబర్ మహాలక్ష్మీ పథకం దరఖాస్తు నంబర్ మీ గ్రామాల్లోకి వచ్చే మా విద్యుత్ సిబ్బందికి అందజేయాలని ఎలిగేడు ఏఈ సంపత్ కుమార్ తెలిపారు.




## బాడీ ఫ్రీజర్‌ను అవసరాలకు ఉచితంగా వాడుకోండి



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలో స్నేహ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉన్నటువంటి బాడీ ఫ్రీజర్ ను మండలం, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం ఉచితంగా వాడుకోవడానికి తీసుకువెళ్ళావచ్చని స్నేహ సేవా ఫౌండేషన్ నిర్ణయం తీసుకుంది. కావున అవసరం ఉన్నవాళ్ళు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బాడీ ఫ్రీజర్ అవసరం ఉన్న వారు కాంటాక్ట్ నెంబర్లకు ఫోన్ చేసి తీసుకువెళ్ళాలని సూచించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 971508965259, ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తూరి ఇంద్రసేన 7995063991, ఉపాధ్యక్షుడు జనగాని సాంబయ్య 9701579343, ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి 8374622108 వారిని సంప్రదించి బాడీ ఫ్రీజర్ ను తీసుకువెళ్ళవచ్చువని వ్యవస్థాపకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## అబాకాస్ టాలెంట్ టెస్టులో
# జూలపల్లి విద్యార్థుల ప్రతిభ

**జూలపల్లి,ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో అబాకాస్ వేదిక జిల్లా స్థాయి పోటీలు గురువారం రోజున నిర్వహించారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో విశ్వం స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో వేదిక్ మాథ్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 50 పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొనగా ఈ పోటీల్లో భాగంగా జూపిటర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జూలపల్లి నుండి రాష్ట్రస్థాయికి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఇందులో విద్యార్థులు సీనియర్ విభాగంలో లెవెల్ టు బి.శ్రీకాంత్,టి.వీణ,జూనియర్ లెవెల్ వన్ విభాగంలో పి.శ్రీ శాన్వి,జూనియర్ లెవెల్ మూడు విభాగంలో వి.శ్రీ వర్షా,వి.అచ్యుత్ స్టార్ జూనియర్ విభాగంలో 113 అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని విద్యార్థులను కరీంనగర్ మేయర్ వై.సునీల్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ అందె కుమార్ పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,పిల్లలు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం వారిని అభినందించారు.



# పెద్దపల్లి పార్లమెంట్‌లో పెరుగుతున్న ఆశావాహులు

- అన్ని రకాల అర్హతలు పరిశీలించి, పార్టీ అభ్యర్థిని నిర్ణయిస్తారు - ఆత్మ బలిదానాలతో ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ
- పార్టీ ప్రతిష్టలను పెంచే వారినే పార్లమెంట్ కమిటీ నిర్ణయిస్తుంది - విలేకరుల సమావేశంలో బిజెపి నాయకుడు కాసిపేట లింగయ్య



గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకతను సంతరించుకున్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం (ఎస్సీ) రిజర్వుడు సీటుకు ఆశావాహులు పెరుగుతున్నారు. భారతీయ జనతా పార్టీ 1980లో ఒక క్రియాశీలక రాజకీయ పార్టీగా రూపొందించారని ఆ పార్టీ సీనియర్ నాయకులు కాసిపేట లింగయ్య తెలిపారు. దేశ రక్షణ కోసం ఏర్పడిన ఈ రాజకీయ పార్టీలో అనేక మంది మహానుభావులు అమరులైనారని ఆయన వివరించారు. అమరుల బలిదానాలతో పురుడు పోసుకున్న భాజాపా కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగంగా గుర్తిస్తుంది. అదే క్రమంలో ఈ రోజు అంతర్భాగంగా ప్రత్యక్షంగా చూపిస్తుందని ఆయన తెలిపారు. రెండు సీట్ల నుంచి 330 సీట్లు గెలుచుకున్న ఏకైక రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించిందని, ఇక ఇప్పుడు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 పార్లమెంట్ సీట్ల లక్ష్యంతో ముందుకు పోతుందని, దేశ ప్రజలలో జాతీయయ భావన పెంపొందించే శిక్షణ కేంద్రంగా భాజాపా పని చేస్తుందని కాసిపేట లింగయ్య పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో కూడా పార్టీకి అన్ని రకాల ఉపయోగపడే వారికి మాత్రమే పార్టీ టికెట్ ప్రకటిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ పొంది పార్టీకి ఏ విధంగా ఉపయోగపడని వారికి ఇక మీద ఎలాంటి అవకాశాలు ఉండవని ఆయన తెల్చి చెప్పారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి దేశ, విదేశాలలో పేరు ప్రఖ్యాతలు పొందుతుందని ఆయన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారు. దేశంలో అత్యధిక సభ్యత్వం సుమారుగా 14 కోట్ల సభ్యత్వం కలిగి ఉన్న రాజకీయ పార్టీగా అగ్రస్థానంలో నిలిచిందని కాసిపేట లింగయ్య తెలిపారు. దేశ రక్షణ, దేశం సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించేది కేవలం బిజెపి పార్టీ అని ఆయన అన్నారు. ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాజాపా నాయకత్వాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని, పెద్దపల్లి పార్లమెంట్‌లో ఈసారి ఒక మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన సీనియర్ నాయకునికి బిజెపి టికెట్ ఇస్తే ఈ ప్రాంత ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని కాసిపేట లింగయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్, షావల్స్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 5 నుంచి 11వ తేదీ వరకు మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో సింగరేణి స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్, షావల్స్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సభ్యులు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాకత, బొగ్గు రవాణాపై, 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం,



సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి తదితర అంశాలపై మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి, ఉద్యోగుల నుంచి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. గనిలో ఉత్పత్తి సజావుగా సాగాలంటే వాహనాల మరమ్మత్తులు సకాలంలో పూర్తి చేసి అందించాలని ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్ అన్నారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. సమావేశంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, బేస్ వర్క్‌షాప్ ఎస్ఇ రామకృష్ణ, షవల్స్ సెక్షన్ ఇన్‌ఛార్జి జనార్దన్, డ్రిల్ సెక్షన్ ఇన్‌ఛార్జి రాం కిషోర్, సంక్షేమాధికారి సురేందర్, ఓసిపి 3 సెక్రటరీ ఇజ్జ రాజయ్య, ఇతర ఓసిపి 3 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 16న భారత్ బంద్ విజయవంతం చేయాలి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్త సమ్మెలో బిఎంఎస్ సంఘం మినహా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలకు చెందాల్సిన బొగ్గు బావులు ప్రైవేట్ పరం అవుతున్నాయని, కార్మిక వర్గానికి చట్టపరమైన వేతనాలు చెల్లించకుండా శ్రమదోపిడీ చేస్తుందని అన్నారు. సింగరేణిలో అనేక చట్టాలను తీసుకు వచ్చి పరిశ్రమలను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ప్రకాష్, ఉప ప్రధాన కార్యదర్శి వైవి.రావు, మడ్డి ఎల్లయ్య, ముస్కు సమ్మయ్య, నాయకులు కె.రాజారత్నం, జిగురు రవీందర్, బుర్ర తిరుపతి, అన్నారావు, మామాడి మహేందర్, ఆవుల తని కుమార్, సిహెచ్.సాగర్, సంపత్ రెడ్డి, డిసెంష్, ఈశ్వర్ రెడ్డి, ఆల్ల రవీందర్, సార శ్రీనివాస్, పొల్లాల రమేష్, ఎన్.అనిల్‌లు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి సర్వే ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం పేరిట 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు అధికారులు సర్వే పనిలో నిమగ్నమయ్యారు. మండలంలోని ఆల్లిపూర్, రెగడిమద్దికుంట గ్రామాలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు వంట గ్యాస్ దరఖాస్తు చేసుకున్న వారిలో దరఖాస్తుదారుల నుంచి ఇంటింటికి తిరిగి గ్యాస్ డీలర్ వివరాలను, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్‌పిజి కంపెనీ పేరు, కస్టమర్ నెంబర్‌ను యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్ శుక్రవారం పరిశీలించారు.

## ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగ పరుచుకోవాలి

రామగిరి-ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం అన్నారు. శుక్రవారం నాగేపల్లి, బేగంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమవతి, మేరి, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గ్యాలంగుట్ట ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించిన జడ్పీటిసి



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో గల గ్యాలం గుట్ట ఆంజనేయ స్వామి ఆలయాన్ని జడ్పీటిసి లచ్చన్న శుక్రవారం దర్శించుకున్నారు. ప్రజలను చల్లంగా చూడాలని స్వామివారిని వేడుకున్నారు. ఆయన వెంట మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, గొల్లపల్లి ఎంపిటిసి ల్యాగాల శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ జబ్బర్, మాజీ ఉప సర్పంచ్ పాశం దేవారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పొన్నవేని రాజు, నాగరాజు, సుధాకర్ తదితరులున్నారు.

## అనుమానితుల సమాచారాన్ని అందించాలి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

గత కొన్ని రోజుల నుంచి సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని, పగలు, రాత్రి సమయాలలో గ్రామాలలో గానీ, చుట్టూ పక్కల ప్రాంతాలలో గానీ ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన, సంచరించిన పోలీసులకు సమాచారం అందించాలని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఎన్.రమాకాంత్ కోరారు. ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో మీ సంబంధిత విపికి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో విలువైన వస్తువులను ఉంచకూడదని సూచనలు చేశారు.

## ఆర్థిక సహాయం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలో గత పది రోజుల క్రితం కొమ్మెట శ్రీకాంత్‌కు చెందిన క్రేజీ ఫొటో స్టూడియో షాట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యింది. తోటి ఫొటోగ్రాఫర్ శ్రీకాంత్‌కు జరిగిన ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సహాయంగా ముస్తాబాద్ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు, ఇతర మండలాల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్లు విరాళంగా సేకరించిన 30వేల రూపాయలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు దుబ్బాక రాజు, బండారి శ్రీకాంత్, బట్టు జీవన్, కసోడి రమేష్, ఈరవేని సత్యనారాయణ, ఎర్రోళ్ల నరేష్, పల్లె వెంకట్, రంజన్ నరేష్, నక్క ప్రశాంత్ తదితరులున్నారు.

## పివికి భారత రత్న ప్రకటించడం పట్ల హర్షం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణలు చేసినటు వంటి మహానుభావుడు సర్వీయ పివి నరసింహ రావుకు భారత రత్న ప్రకటించడం పట్ల భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన సుల్తానాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం ఇంత పురోగతిలో ముందున్నదంటే ఆనాడు భారత దేశ ప్రధానిగా ఉన్నటువంటి పివి ఎన్నో త్యాగాలు చేసి, దేశ అభివృద్ధి కోసం సంస్కరణ బాటలో పునాది వేసినటువంటి మహానుభావుడు, బహుబాషా కోవిదుడుగా పేరు ఉండటమే కాకుండా అన్ని రంగాల్లో రాణించిన పివి మన కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు కావడం మన జిల్లాకే గర్వకారణమని, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి ఈ మహత్కార్యం ఈనాడు నెరవేరడం గొప్ప విషయమని కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట రియల్ డమాల్..!

### చుక్కలంటిన ధరలతో బెంబేలెత్తుతున్న కొనుగోలుదారులు ఘననీయంగా తగ్గిన రిజిస్ట్రేషన్లు

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

దశాబ్ధ కాలంగా నర్సంపేట పట్టణంలో రియల్ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగి పలువురు రియల్ఎస్టేట్ వ్యాపారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారు. అనూహ్యంగా సంవత్సర కాలం నుంచి రియల్ఎస్టేట్ వ్యాపారం కుదేలు కావడానికి ప్రధాన కారణం ప్లాట్ల ధరలు ఆకాశాన్ని అంటడమే కారణం. దీంతో నర్సంపేటలో రియల్ఎస్టేట్ రంగానికి గట్టు పరిస్థితి ఎదురైందని చెప్పవచ్చు. వరంగల్, హైదరాబాద్ వంటి గ్రేటర్ నగరాలకు మించి రియల్ఎస్టేట్ వ్యాపారులు ఫ్లాట్ల ధరలు పెంచడంతో సామాన్య మానవులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు ఒకే చోట నాలుగు నుంచి ఐదు ఎకరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసి అన్ని అనుమతులు తీసుకున్నామంటూ ఫ్లాట్లు చేసి విపరీతమైన ధరలు పెంచడంతో ఎవరు ఫ్లాట్లు కొనడానికి ముందుకు రావడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే దినదినా భివృద్ధి చెందుతున్న నర్సంపేటలో రియల్ఎస్టేట్ వ్యాపారం కూడా ఎంతో జోరుగా సాగింది. ఒకప్పుడు గజానికి రూపాయలు వెయ్యి, రూపా యలు రెండు వేలు ధర ఉంటే నేడు గజానికి రూ.20వేల పైన్నే ఉండ టంతో ఫ్లాట్లు కొనడానికి ఎవరు సాహించడం లేదు. వెంచర్లు వేసిన వారు కోట్లకు పడగలెత్తినప్పటికి ప్రస్తుతం ఆరు నెలల నుంచి ఈ వ్యాపారం పూర్తిగా డీలా పడి పోయింది. ప్రధానంగా నర్సంపేట చుట్టుపక్కల గల వరంగల్‌లో నెక్కొండ రోడ్డు మహబూబాబాద్ రోడ్డు, మల్లంపల్లి రోడ్డు, అంగడి ఏరియాలలో ఎకరాల కొద్ది వెంచర్లు చేసి ఫ్లాట్లు విక్రయించారు. ప్రస్తుతం కొంత మంది రియల్ఎస్టేట్ వ్యాపారులు కొన్ని చోట్ల వెంచర్లు చేసి అన్ని రకాల అనుమతులు పొందామని అందమైన బ్రోచర్లతో ప్రచారం చేస్తున్నప్పటికి వారు చెప్పేరేట్లకు కొనుగోలు దారులు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో ఫ్లాట్లు అమ్మేవారు కాని కొనే వారు కనిపించడం లేదు. ఒకప్పుడు ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు రియల్ఎస్టేట్ రంగంలోకి అడుగుపెట్టి కోట్లకు పడుగలెత్తి ఆర్ధిక పరిపృష్టి సాధించారనేది వాస్తవం. వారి అధృష్టం అప్పుడు అలా ఉంటే పట్టణంలో ఫ్లాట్లు ఉండాలని ఆశతో గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు చేసిన ఫ్లాట్లను అవసరానికి అమ్ముకుందామంటే కొనుగోలు చేసే వారే కరువయ్యారు. దీంతో ఎక్కడ చేసిన వెంచర్లలో అక్కడే ఫ్లాట్లు మిగిలిపోయి ఉంటు న్నాయి. కొంత మంది వ్యాపారస్తులు తమ వెంచర్లలోని ఫ్లాట్లను బాగాలుగా పంచు కుంటు న్నారు. ఒక వంతు డబ్బులు పెట్టి కొనుగోలు చేసి మూడు వంతులు రేట్లు పెంచి అమ్మడం వలన సామాన్యులు ఫ్లాట్లు కొనలేని పరిస్థితులు కానవస్తున్నాయి. ఇలా పట్టణంలో ఆరు నెలల నుంచి క్రయ విక్రయాలు నిలిచిపోవడంతో ఒక్కసారిగా రియల్ఎస్టేట్ వ్యాపారం పతనం అయిపోయిందని చెప్పవచ్చు.



# కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

### - పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో రెండవవిడత ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్ పరీక్షలు నాల్గవరోజైన శుక్రవారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వ హించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీ లించారు. జిల్లాలో మంగళవారం నుంచి రెండవ విడత ఫిబ్రవరి 6నుంచి 10వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా,




విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 219మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 217మంది విద్యార్థులు హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 37మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 35మంది విద్యార్థులు హాజరుకాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 170మంది కాగా, 165మంది విద్యార్థులు హాజరు కాగా 5గురు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 29మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28మంది హాజరు కాగా, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# పీవీ నరసింహారావుకు బిజెపి పట్టం

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

దివంగత మాజీ ప్రధాని,రాజనీతిజ్ఞులు,బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావును కాంగ్రెస్ పార్టీ విస్మరించినా,ఆయన సేవల్ని గుర్తించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు ప్రకటించి సమున్నతన స్థానం కల్పించిందని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.పీవీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం సివి నరసింమారావు జన్మస్థలం వారి స్మారక మందిరం,లక్నేపల్లి గ్రామంలో రవికుమార్ ఆధ్వర్యంలో పివి విగ్రహానికి పూలమాల వేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవికుమర్ మాట్లాడుతూ పివి భారత రత్నకు ఎంపికవడం దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు.తెలంగాణ ముద్దుబిడ్డ దేశ క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అభివృద్ధి దిశగా నడిపించిన మహానీయుడు పివి అని కొనియాడారు.కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఆయన సేవల్ని గుర్తించలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వడ్డపల్లి



నరసింహరాములు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు రాణా ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్,శక్తి కేంద్ర ఇన్చార్జి బుసాని సుదర్శన్, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ముతినేని వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మినుముల రాజు, గోల్యానాయక్, వీరన్న, జుర్రు రాజు, బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నెక్కొండ మండలం హరిచంద్ తండాకి చెందిన సొసైటీ డైరెక్టర్ తేజావత్ గోపి నాయక్ తండ్రి తేజావత్ అమ్రు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా అతని మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం స్వగృ హమునకు వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరా మర్శించారు. పరామర్శలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, గుంటుక సోమయ్య,పార్టీ ముఖ్య నాయకులు,క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



### మహబూబాబాద్‌లో
## భారీగా సిఐల బదిలీలు

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో భారీగా సిఐల బదిలీలు శుక్రవారం జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బదిలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిబి మహబూబాబాద్‌గా పనిచేస్తున్న పి.బాలాజీ వరప్రసాద్ మహబూబాబాద్ టౌన్ పిఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ.చంద్రమౌళి సిసిఎస్ నుండి గూడూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. కె.ఫణిదర్ గూడూరు సర్కిల్ నుండి తొర్రూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. వై.సత్యనారాయణ తొర్రూరు సర్కిల్ నుండి డిసిబి మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. ఎల్.మంగిలాల్ సిఎస్‌బి-1 రామగుండం నుండి మహబూబాబాద్ రూరల్ సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. బి.రమేష్ మహబూబాబాద్ రూరల్ నుండి డిసిఆర్‌బి మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. సిహెచ్ శ్రీనివాస్ డిసిఆర్‌బి నుండి మల్టిజోన్-1కి అటాచ్ చేశారు. దెవేందర్‌ను వరంగల్ కమిషనరేట్ నుండి మరిపెడ సర్కిల్‌కు బదిలీ చేశారు. ఎల్.రాజు నుండి మరిపెడ సర్కిల్ నుండి మల్టిజోన్-1 అటాచ్ చేశారు.

### పివి నర్సింహరావుకు
## భారతరత్నపై హర్షం

కురవి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని, బహుబాషా కోవిదుడు పీవీ నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అత్యు న్నత పురస్కారం ఇవ్వడం పట్ల కురవి ఎంపిపి గుగు లోతు పద్మావతి రవినాయక్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పీవి శతజయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించి పివికి భారతరత్న ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పీవీకి ఈపురస్కారం దక్కడం యావత్ తెలంగాణ ప్రజాణికానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. పీవీ కుతురు వాణిదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పిఏసిఎస్ చైర్మన్ గిరిపై అవిశ్వాసంకు కసరత్తు..!?

### -కసరత్తులో కాంగ్రెస్ అధిష్టానం, డైరెక్టర్‌ల అడుగులు..!

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం వేటు తప్పదా అన్నట్లు కాటారం మడంలంలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో పిఏసిఎస్ చైర్మన్ గిరిపై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గిరిని కైవసం చేసుకుంది. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో బిఆర్ఎస్‌కు చెందిన పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్‌లు అవిశ్వాసం పెట్టి పిఏసిఎస్ పాలకవర్గాన్ని హస్తగతం చేసుకున్నారు. కాగా ఇదే తరుణంలో కాటారం మండలంలోని పిఏసిఎస్ పాలకవర్గం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏదిఏమైనా పిఏసిఎస్ ఛైర్మన్‌పై పాలకవర్గం అవిశ్వాసం పెడితే సర్వత్రా చర్చనీయాంశంగా మారనుంది.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

తరిగొప్పుల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతోపాటు బొంతగట్టు నాగారం, బొత్తల పర్రె, మరియాపురం గ్రామాల్లో పర్య టించారు. గృహజ్యోతి మహాలక్ష్మీ పథకంలో భాగంగా సబ్సిడీపై గ్యాస్ అందించ డానికి అధికారులు చేస్తున్న నమోదు కసరత్తు ప్రక్రియ, తహ సీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ మిస్బాఆలం, యాదగిరి, కార్యదర్శులు భాగ్యలక్ష్మీ, మాధవి, రాజు, అంగన్‌వాడీలుపాల్గొన్నారు.



వేములవాడ వార్త

# ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన నాలుగక్షరాలు పిఆర్‌టియు

– సంఘం ఆవిర్భావ వేడుకలలో జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన నాలుగక్షరాలు పిఆర్‌టియు అని సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ గత 53 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సేవలో అనేక ప్రభుత్వాలను ఒప్పించి ఉపాధ్యాయ లోకానికి ప్రయోజనం కలిగించే రీతిలో ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పించిందని అన్నారు. సంఘం 54వ ఆవిర్భావ దినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో పిఆర్‌టియు పతాకాన్ని ఆవిష్కరించి, తదనంతరం సంఘ పటిష్టతకు, అభివృద్ధికి ఆవిర్భావం నుంచి పాటుపడిన సీనియర్ నాయకులు దండ నర్సింహ రెడ్డి, మోత్కూరి నారాయణ, రామస్వామి, కిషన్ రావు, తన కుమారున్ని ఐఏఎస్ అధికారిగా తీర్చిదిద్దిన ఆవుల లక్ష్మయ్య, ఇటీవల తెలుగులో డాక్టరేట్ సాధించిన డి.లక్ష్మణ్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ గత 53 సంవత్సరాలుగా సుస్థిరంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 85వేల



సభ్యత్వం కలిగిన చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బాసెట్టి రవినందన్ రావు, మెరుగు రాజమౌళి, ఆకుల రాజన్న, కాసర్ల శ్రీనివాస్, సంది సంపత్ రెడ్డి, చిలువేరు సదాశివ, ఇరుగురాల ఓదెలు, పెర్కారి శ్రీధర్ రావు, కర్రె రాజు, కర్రె ప్రవీణ్, జిల్లా నాయకులు శ్రీరాముల రాజయ్య, సంతోష్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు మెతుకు తిరుపతి, మారెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా బొమ్మల కొలువు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌సిఓఎ క్లబ్‌లో శుక్రవారం బొమ్మల కొలువును వైభవంగా నిర్వహించారు. లేడీస్ క్లబ్ ఏరియా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి సిఅండ్ఎండి సతీమణి శారద బలరాం ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా సతీమణి కళ్యాని శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరి కాయను కొట్టి అమ్మవారికి పూజలు చేసి క్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిఎం కార్పొరేట్ రక్షణ గురవయ్య, ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎంల సతీమణులు లక్ష్మి శ్రీనివాస్, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి రావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా, లేడీస్ క్లబ్ సభ్యులు కల్పన, సృజన, లత, మంజూ, శోభన, కవిత తదితరులున్నారు.

## యుపిఎఫ్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస్ గౌడ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** యునైటెడ్ పూలే ఫ్రంట్ (యుపిఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస గౌడ్ నియమితులయ్యారు. భారత జాగృతి సమన్వయంతో యుపిఎఫ్ ఉద్యమాలు బిసి సంఘాల మేధావులు, ప్రజా సంఘాలతో సంయుక్తంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. ఫిబ్రవరి 12న మహాధర్నా అన్ని జిల్లాల్లో యుపిఎఫ్ కమిటీ నిర్మాణాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా బండారి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తున్న సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన బండారి శ్రీనివాస్ గౌడ్ కల్వకుంట్ల కవితను కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. బిసి డిమాండ్ల పరిష్కారం కోసం తన సాయశక్తుల పోరాటాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యాచరణలో భాగంగా ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టాలని నిర్ణయించారని, దీన్ని అన్ని బిసి సంఘాలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.



## కళాకారుల అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై పెద్దపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆట పాటలతో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గుండ్ల స్నేహలత, దయానర్సింగ్, బుర్ర శంకర్ గౌడ్, ఢిల్లీ వెంకటస్వామి, సాన గుండా రవీందర్, నారగోని సరిత, స్పందన, శ్వేత, ఉప్పు స్పందన తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జనవరి 14న గోదావరిఖనిలోని డిగ్రీ, పిజి కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఈ నెల 10, 11న హన్మకొండ జిల్లా ధర్మసాగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు స్థానిక రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు అరికిల్ల అర్పన్, ఉమా మహేష్ ఎంపికై నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయాద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థులను అభినందించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కేకే ప్రత్యేక పూజలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.** మాఘమావాస్య సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వయంబు వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సిరిసిల్ల నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా స్వామివారిని ఆయన వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్‌కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల విజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు అన్నం శ్రీధర్ రెడ్డి, యాగండ్ల మల్లేష్, అభి, మిడిదొడ్డి భాను, చెల్లాపురం మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

## పురస్కారాల గ్రహీతకు సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



స్వామి వివేక నంద జన్మదినం సందర్భంగా పురస్కారం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా పురస్కారం అందుకున్న బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణ చారిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహిత బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణ చారికి స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు నర్సల సద్గుణ చారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చింతోజు కిషన్ చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చింతోజు శ్రీనివాస చారి, ఒరగంటి బ్రహ్మచారి, చింతోజు సంతోష్ చారి, పొలాల రాం ప్రసాద్ చారిలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, పురస్కారం అందుకోవడం పట్ల రాజూరి సద్గుణ చారికి అభినందనలు తెలిపారు.

## బుగ్గ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో మాఘ మాసం సందర్భంగా బుగ్గ రామస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజల్లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పద్మ దంపతులు, గ్రామ మాజీ సర్పంచ్ సడిమేల సుజాత ఎల్లం దంపతులు, మెంగాని శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ దంపతులు, బిఆర్ఎస్ నాయకులు అల్లం లక్ష్మణ్ దంపతులు, సందుపట్ల చిన్న అంజిరెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ మహాసభలకు తరలి రావాలి

**వేములవాడ, ప్రభాతవార్త.** ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ మహాసభలకు ఉపాధ్యాయులు తరలి రావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలచందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకుపోయిన విద్యా సమస్యలను తీర్చుకోవడానికి విద్యా వ్యవస్థకు, రాజకీయ వ్యవస్థకు మధ్య ఉన్న అంతరాయం పూడ్చే దిశగా ప్రయత్నం చేసుకోవడానికి విద్య సదస్సుకు హాజరు కావాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈ సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా సీతారాముల జాతర

– భారీగా తరలి వచ్చిన భక్తజన సందోహం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. జోగాపూర్ రాముని జాతరకు గ్రామస్తులే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. చందుర్తి జడ్పిటిసి నాగం కుమార స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. జడ్పిటిసికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగం రాజమల్లయ్య, మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్, రామాలయ కమిటీ చైర్మన్ బిల్లా వెంకట్



రాములు, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, గజవాడ రాము, నాగం గణేష్, మద్దిరాల ప్రవీణ్‌తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంథని వార్త

# క్రికెట్ పోటీల్లో లక్కారం జట్టు ఘన విజయం

ముత్తారం, ప్రభాతవార్త.



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో భోనగిరి లడ్డు స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో ముత్తారం మండలం లక్కారం జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో అడ్రియాల జట్టుతో తల పడ్డ లక్కారం జట్టు మొదట బ్యాటింగ్ చేసి 103 పరుగులు సాధించింది. తరువాత బ్యాటింగ్ చేసిన అడ్రియాల జట్టు 75 పరుగులు తీసింది. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన లక్కారం జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన లక్కారం జట్టును సర్పంచ్ అత్తె లలిత, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి అభినందించారు.

# బిజెపి నాయకుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పివి నరసింహా రావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వటాన్ని హర్షిస్తూ బిజెపి చెన్నూరు ప్రభారి క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పివి నరసింహా రావు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధాని అయినప్పటికీ వారి సేవలకు గుర్తుగా భారత రత్న ప్రకటించడాన్ని దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, మహావాది రామన్న, గుండబోయిన లక్ష్మణ్, జక్కుల నరహరి, సీతకారి చంద్రశేఖర్, సిరిశెట్టి మల్లేష్ గౌడ్, బూడిద రమేష్, జనగామ సాగర్, బొల్లారం రామకృష్ణ, అరిగెల శ్రావణ్‌పాల్గొన్నారు.

# పివికి భారత రత్న పురస్కారాన్ని ప్రకటించడం పట్ల హర్షం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహా రావుకు, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడం పట్ల ముస్తాబాద్ మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు. దివంగత పివి నరసింహ రావుకు భారత రత్న పురస్కారం ప్రకటించడం తెలంగాణకు దక్కిన గౌరవంగా ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మేరుగు అంజా గౌడ్, పార్టీ నేతలు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# లొంకా వీర హనుమాన్ ను దర్శించుకున్న బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో వెలసిన లొంకా వీర హనుమాన్ స్వామి వారిని బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. మాఘ అమావాస్య సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడి పంటతో అందరూ ఆనందంగా ఉండాలని స్వామివారిని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్నారని స్థానిక నాయకత్వం చొరవ తీసుకుని లొంకా హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందగిరి రాహుల్ గౌడ్, ఏదుమ్యాకల మధుకర్, జంగం వంశీ, సామోజీ గౌతం, వనపర్తి పరశురాములు, చందనం కిషోర్, ఉప్పుల గౌతం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పివికి భారతరత్న అవార్డు దక్కడం హర్షనీయం

మల్యాల, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉక్కుమనిషిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లావాసిగా బహుభాషా కోవిదుడు, దివంగత నేత పివి నరసింహా రావు కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును కేటాయించడం హర్షనీయమని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రాముఖ్యతతో పాటు భారతదేశ ప్రాధాన్యతలను ప్రపంచ దేశాలకు చాటినప్పటికీ కాంగ్రెస్ పార్టీ పివి అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించక పోగా ఆ పార్టీ హయంలో ఎలాంటి అవార్డులు కేటాయించ కుండా అణిచివేశారని విమర్శించారు. దేశానికి వన్నె తెచ్చిన వ్యక్తికి మోడీ ప్రభుత్వం భారతరత్న అవార్డులు కేటాయించడం గర్వకారణం అన్నారు.

# గృహజ్యోతి అర్హుల నమోదు పరిశీలించిన విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న గృహజ్యోతి పథకంలో అర్హులను ఎంపిక చేసేందుకు గాను మల్యాల మండలంలో నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియను శుక్రవారం జగిత్యాల జిల్లా ఎన్‌పిడిసిఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ జ్యోతి పథకం ద్వారా అర్హుల జాబితా ప్రకారం వారి ఆధార్ కార్డ్, సెల్ నెంబర్, రేషన్ కార్డుతో పాటు కరెంటు బిల్లుకు సంబంధించిన వివరాల నమోదు పై సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా బాధ్యతయుతంగా లబ్దిదారుల వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో సుమారు 26 వేల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, వీరందరూ ఇండ్లకు వచ్చే బిల్లింగ్ సిబ్బందికి తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలతో అందుబాటులో ఉండి సహకరించాలని అన్నారు. ఈనెల 15 లోపే నమోదు కార్యక్రమాలు పూర్తి కానునందున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని, అందుబాటులో లేనివారు సమీప విద్యుత్ ఏఈ లేదా అకౌంట్స్ వద్ద కూడా తమ వివరణ చేయవచ్చునని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సబ్ డివిజన్ ఏడి బాలలింగం, టెక్నికల్ ఏడి నగేష్, అకౌంట్స్ అధికారి రమేష్, విద్యుత్ సబ్ ఇంజనీర్లు గంగరాజు, జగదీశ్వర్ పాల్గొన్నారు.

# రూ.500 గ్యాస్ అమలు కొరకు ప్రభుత్వం సిద్ధం

గుర్రంపోడ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

రూ. 500లకు గ్యాస్ అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు గ్రామ కార్యదర్శులు అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్‌ల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా జాబితాను సిద్ధం చేస్తున్నారు. అతి త్వరలోనే ఈ పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉందని కొప్పోల్ గ్రామ కార్యదర్శి సతీష్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో గ్యాస్‌కి సంబంధించిన వివరాలు తప్పుగా నమోదు అయిన వారు గ్యాస్‌బుక్ తీసుకొచ్చి సరి చేసుకోవాలని వారు అన్నారు.

# పివికి భారత రత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసిన కోలేటి దామోదర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, మహామేధావి, బహుభాషా ప్రావీణ్యుడు, భారత దేశ మాజీ ప్రధాని కీ॥శే పీవీ నరసింహ రావుకు భారత ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ హర్షాన్ని ప్రకటించారు. పివి తెలుగు వాడు కావటం, అందునా తెలంగాణ బిడ్డ కావటం, ముఖ్యంగా తాను పుట్టి పెరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాడు కావటం తనకెంతో ఆనందదాయకమని అన్నారు. పివితో తనకు సుదీర్ఘమైన ఆత్మీయ అనుబంధం ఉందని, ఇంత కాలానికి పివి దేశానికి చేసిన సేవలకు గుర్తింపు లభించి, దేశ అత్యున్నత పురస్కారం ఆయనను వరించిందని దామోదర్ అన్నారు.

# ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11.30గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల రేషన్‌కార్డుతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ శ్రీధర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రియేటివిటి ఉంటేనే లైఫ్....

## - ట్రస్మా గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్రావు

రామడుగు ప్రభాతవార్త:

నేటి ఆధునిక ప్రపంచంలో క్రియేటివిటి ఉంటేనే లైఫ్ అని ట్రస్మా రాష్ట్ర గౌరవ అద్యక్షులు యాదగిరి శేఖర్రావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఇంటర్ స్కూల్ కాంపిటేషన్‌లో వెలిచాల గ్రామ సరస్వతి ఇంగ్లీష్‌మీడియం హై స్కూల స్టూడెంట్స్ పాల్గొని సత్తాచాటారు. ఈ సందర్భంగా స్కూల్‌లో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు అభాకస్ వేదిక మ్యాథ్స్ దోహం చేస్తాయన్నారు. జూనియర్స్ లెవల్ లో రాచమల్ల నవనీత ఉమ్మడి జిల్లా టాపర్‌గా, స్టార్ జూనియర్ కన్సోలేషన్ విభాగంలో సిరిపురం సాయిచరణ్,మేకల భవిష్య,



సీనియర్స్ విభాగంలో రేగూరి మనసీవ, బైరగోని సుహాని, పెద్ది సిరి నిలువగా వారికి నగదు బహుమతులు అందించారు. నవనీత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ట్రస్మా రామడుగు మండల అద్యక్షులు పంజాల జగన్‌మోహన్ గౌడ్, అడ్వకెట్ చామనపల్లి రమేష్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లి ఎస్ఆర్ గార్డెన్‌లో బ్యూటీ అండ్ వెల్నెస్ సెమినార్ ఉచిత ట్రైనింగ్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బ్యూటీషియన్ బ్యూటీ వెల్నెస్,స్కిల్ డెవలప్‌మెంట్ సెమినార్ కార్యక్రమం పలువురి మహిళల్ని ఆకట్టుకుంది.సక్సెస్ బ్యూటీ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సహకారంతో బ్యూటీ వెల్నెస్,స్కిల్ డెవలప్‌మెంట్‌పై సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి కాంతకుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మారం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్‌ను అభినందించారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సెమినార్ నిర్వహించడం అర్శించదగ్గ విషయమని అన్నారు.పరిసర ప్రాంతాల నుండి సుమారుగా 300 మంది పైగా మహిళలు ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటర్నేషల్ బ్యూటీ ట్రైనర్ స్వప్న రావు,ఐఎస్ఎంలైఫ్ కోచ్ తోట సందీప్,కనుగుల భానుప్రకాష్‌లు మహిళలకు ఆత్మవిశ్వాసం అనేది అందంతోనే పూర్తిగా నిలబడుతుందని,ప్రతి ఒక్క మహిళ రాబోయే రోజుల్లో తన జీవనాన్ని సొంత ఉపాధితో ఏర్పరచుకోవడానికి అన్ని విధాలుగా స్పష్టమైన సురక్షితమైన అందం పరిష్కారాలు,మార్గాలు పైన చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ కన్వీనర్ జంగ మహేంధర్,సభ్యులు సంగ రంజిత్,వేల్పుల నాగరాజు,జెల్ల సంపత్,ఆవుల మహేష్,తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్‌తో పాటు పలువురు మహిళా మణులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం బహిరంగ వేలం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాలకు సంబంధించిన సర్వే నెంబర్ 171 నందుసుమారు విస్తీర్ణం రెండు ఎకరాల భూమిలో ఒక సంవత్సర కాల పరిమితితో తేది 01/04/2024 నుండి 31/03/2025 వరకు వివిధ ఎగ్జిబిషన్,సర్కస్ నిర్వహణ నిమిత్తం లీజుకు ఇచ్చుటకు గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం తేది 09/02/2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ పరివేక్షణలో సదరు దేవాలయ ప్రాంగణంలో రెండో సారి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు ఆలయ ఈఓపి వేణుగోపాల్ తెలిపారు.ఈవో మాట్లాడుతూ ఇట్టివేలం పాటలో రూ.22,05,000/- గుర్రాల వంశీ కృష్ణ,(ఫన్ టైం ఎగ్జిబిషన్) హెచ్చు పాటదారునిగా నిలిచినట్లు ఈవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్ సిబ్బంది రవీంధర్,భార్గవ్,రజినికాంత్,రఘు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# జమీయా మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫోద్దీన్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ జమీయ మసీద్ కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ షర్ఫోద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శుక్రవారం తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రం లోని జమియామసీద్ కమిటీ సమావేశం సయ్యద్ సిరాజోద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. నా నియా మకానికి సహకరించిన కమిటీ సమా వేశం సయ్యద్ షర్ఫోద్దీన్ కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సయ్యద్ హమీద్అలీ(సాజీద్), ఎండి.అమరుల్లాఖాన్, ఎండి.సాదక్, సరిఫోద్దీన్, ఫోటోరైటప్ :09మానకొండూర్01జమీయా మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ

# మిర్జంపేట సమ్మక్క జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని మిర్జంపేట సమ్మక్క జాతరకు ఉమ రంగ ఏర్పాట్లుకు చేస్తున్నామని జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ తెలిపారు. జాతర సందర్భంగా మిర్జంపేట కమాన్ నుండి జాతరకు వచ్చే రహదారిని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో సమ్మక్క జాతర వరకు మట్టి పోసి రోడ్డు బాగు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో తారుపల్లి నుంచి మిర్జంపేట వరకు మట్టి రోడ్డు ఉండగా జాతర సందర్భంగా ఎమ్మెల్యే తారు రోడ్డుతో డబల్‌రోడ్డు పనులు కూడా పూర్తి చేయించినందుకు ఎమ్మెల్యేకు ఉయ్యాల అశోక్‌తో పాటు ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర వైస్ చైర్మన్ మూలరాజు,కోశాధికారి కొక్కెర్ల రాయమల్లు,మెంబర్లు ఉయ్యాల నరేష్,ఉయ్యాల రాజ్‌సాబ్,తిప్పని తిరుపతి,పుల్లూరు సదయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో ఎఫ్ఎంసీజి కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు కంపెనీ ఉత్పత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్ కొత్తగట్టు గ్రామంలో బిక్షపతి అనే రైతు పొలంటో ఎఫ్ఎంసిజీ వాయోబెల్ అనే కొత్త కలుపు మందుపైనా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామాల ప్రజలు హాజరైనా క్షేత్రియ ప్రదర్శన పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసి కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పి.వి.కి భారతరత్న రావడం దేశానికే గర్వం

చొప్పదండి ప్రభాతవార్త:



స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి. నర్సింహరావుకు ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఆవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దేశానికే గర్వంగా ఉందని మెట్‌పల్లి ఖాధీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ మెంబర్ కార్యదర్శి ఇప్పనపల్లి సాంబయ్య అన్నారు. పి.వి. నర్సింహరావు మన దేశానికి 1991 నుండి 1996 వరకు ప్రధానిగా పనిచేశారని ఆయన బహుబాష కోవి దుడు రచయిత భారత ఆర్థిక వ్యవ స్థలో విప్లవత్మకమైన సంస్కరణాలకు బీజం వేసిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఆయన మెట్‌పల్లి ఖాధీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ పూర్వ అద్యక్షులుగా 1967 నుండి 1983 వరకు 16 సంవత్సరాల పాటు చైర్మెన్‌గా విధులు నిర్వర్తించి సంస్థానాన్ని అభివృద్ధి పరిచారని తెలిపారు. అలాంటి సంస్థలో తాను పనిచేయడం హర్షనియంగా ఉందని తెలిపారు. భారత రత్న ఆవార్డును ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పి.వి. సేవలను గుర్తించిన కేంద్రం

చొప్పదండి ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకటనర్సింహరావు కు అత్యున్నత పౌర పురస్కరం, భారత రత్న ప్రకటి ంచడం హర్షనియమని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార చాణిక్యుడిగా దేశాన్ని సంస్కరణాల వైపు నడిపిన గొప్ప ఆర్థిక వేత్తగా ఆయనకు గుర్తింపు ఉందని అన్నారు. తెలుగు రాష్టం నుండి మొట్టమొదటి వ్యక్తి ప్రధానమంత్రి కావడం ఆయన సేవలను గుర్తించి కేంద్రం భారతరత్న ప్రకటించడంతో ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐని కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి సిఐగా పదవి బాద్యతలు చేపట్టిన ఆర్. ప్రకాష్‌గౌడ్‌ను పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందుగౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, జిల్లా నాయకులు గుర్రం రమేష్‌గౌడ్, చీకటి కుమారస్వామి, గుర్రం రాజేందర్ రెడ్డి, మేడి శంబయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లపై ఇంటింటి సర్వే

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని 24 గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ప్రకటించడం పట్ల గ్రామగ్రామాన సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని అంకంపల్లెలో సర్వే జరుగుతుండగా తహసీల్దార్ జాహెద్ పాషా సర్వే చేస్తున్న వారితో ఇంటింటా తిరిగారు. ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్నా వారి ఇంటింటికి వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. పిఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో పిఆర్టీయు టిఎస్జగిత్యాల జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్సొసైటీ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య బోధన ఉపాధ్యాయులకు సవాలుగా మారిందన్నారు. పిల్లలు సెల్ఫోన్లకు అలవాటు పడి విద్యపై దృష్టి పెట్టడం లేదని, విద్యార్థులకు ఉపాధ్యాయుల పట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు తగ్గిపోయాయని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని సూచించారు. పిఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రక్తదానం చేసిన పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్రెడ్డితో పాటు 33 మంది ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందించి, వారికి సర్టిఫికేట్లు అందించారు. జిల్లాలో వివిధ సమాజ సేవా కార్యక్రమాలు, చేపడుతున్న పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు అమర్నాథ్రెడ్డి, బోయినపల్లి ఆనందరావును ఆమె అభినందించారు. అంతకుముందు పిఆర్టీయు సంఘం ఆవిర్భావ దినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్రెడ్డి సంఘ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు అధికార పత్రిక పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు జాలి మహేంధర్రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్సొసైటీ ప్రతినిధులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టిఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్, పిఆర్టీయు టిఎస్రాష్ట్ర నాయకులు జమిల్, రాజు, మహేష్, చంద్రప్రకాష్, శ్రీనివాస్రెడ్డి, సురేఖ, జమున, జయప్రద, వసంత, చందన, రాధాలక్ష్మి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, మల్లారెడ్డి, 18 మండలాల నుండి హాజరైన రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.

## ఓసిపి I ప్రాజెక్ట్ను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా



**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 ప్రాజెక్ట్ను డైరెక్టర్ ఆపరేషన్ ్స అండ్ పా ఎన్వికె శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ముందుగా వారు గని ఆవరణలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ఉత్పత్తి, ఉత్పాదకత, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. అనంతరం ఓసిపి 1 ఉపరితల గని క్వారీలోకి వెళ్లి నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. భద్రతతో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని, అందుకు కావాల్సిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. వారితోపాటు సేఫ్టీ జిఎం కార్పొరేట్ కె.గురవయ్య, ఇన్ఛార్జి ఆర్జీ 3 జిఎం ఎన్.రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్.వెంకట రమణ, ఇన్ఛార్జి మెనేజర్ ఎ.కోటయ్యతోపాటు ఇతర అధికారులు తదితరులున్నారు.

# పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**



**చొప్పదండి ప్రభాతవార్త:** గ్రామ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని రుక్మాపూర్, కొలిమికుంట, కరీంనగర్ రూరల్ మండలంలో చామన్పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డేను పరిశీలించారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామంలో ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శత శాతం టాక్స్ కలెక్షన్ జరగాలని, సిగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కొలిమికుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. చిన్న పిల్లలను ఎప్పుడు వారి చేతులు పట్టుకుని పైకి లేపకూడదని అలా చేయడం ద్వారా వారి ఎముకలలో ఇబ్బందులు కలుగుతాయని వారిని జాగ్రత్తగా పైకి లేపాలని పేర్కొన్నారు. పిల్లలతో మాట్లాడుతూ వారికి ఇస్తున్న ఆహార వివరాలను అడిగి తెల్సుకున్నారు. తదుపరి అంగనవడి సెంటర్లోని పిల్లలకు ఆడుకోవడానికి ఇస్తున్న ఆట వస్తువులను స్టాక్ వివరాలపై వాకబు చేశారు. చొప్పదండి శివారులోని కెనాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న 100 రోజుల పనులను పరిశీలించారు. చివరగా కరీంనగర్ రూరల్ చామన్పల్లి గ్రామంలోని నర్సరీ కంపోస్టు షెడ్డును పరిశీలించి నిర్వహణ వివరాలను అడిగితెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీరబుచ్చయ్య, డిఆర్డిఒ శ్రీలత, తహసీల్దార్ నరేందర్, ఎంపిడిఒ

## ఓసిపి 3 సిహెచ్పిని సందర్శించిన

# ఇడి కోల్మూవ్మెంట్



**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 3 సిహెచ్పిని ఇడి కోల్మూవ్మెంట్ జె.అల్విన్ అధికారులతో కలిసి శుక్రవారం సందర్శించారు. వారు ముందుగా ఆఫీస్ నందు సర్వే మ్యాప్ ద్వారా ఓసిపి 3 సిహెచ్పిలో బొగ్గు రవాణాను సమీక్షించారు. అనంతరం ఓసిపి 3 సిహెచ్పిలో నిర్మాణం పనులను పరిశీలించి, త్వరితగతిన పనులు జరిగేలా చూడాలని అన్నారు. బొగ్గు అవసరాల దృష్ట్యా అత్యధిక రేకులు రవాణా జరిగే విధంగా, బొగ్గు నిల్వలు ఉండే విధంగా అధికారులను ఆదేశించారు. వారి వెంట జిఎం ఎల్వి.సూర్యనారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఎస్ఇ సిహెచ్పి సదానందం, ఓసిపి 3 సిహెచ్పి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలి

**- గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్య ప్రాముఖ్యత గురించి వివరించాలి**
**- బధిరుల ఆశ్రమ పాఠశాలలో లైబ్రరి ఏర్పాటు చేస్తా**
**- పిల్లల తల్లిదండ్రులకు, టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** వైకల్యం తోడైన అద్భుతమై విజయాలను సొంతం చేసుకోగల బధిరుల ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్నేహిత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శరీరంలో అన్ని అవయవాలు సరిగా పనిచేసినప్పటికి అనుకున్న విజయాలను సాధించడంలో కొందరు వెనకబడి పోతారని, కాని వైకల్యం తోడైనప్పటికీ సకలాంగులకన్న అద్భుతమైన విజయాలను బధిరులు సునాసంగా సాధించగలరని, అలాంటి వారి ప్రతిభను ప్రపంచానికి చాట్టిచెప్పాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గతంలో పనిచేసిన జిల్లాలలో స్నేహిత కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ, కరీంనగర్ జిల్లాలో బధిరుల పాఠశాలలో నిర్వహించిన్న స్నేహిత కార్యక్రమం ఎక్కువ సంతోషాన్నిచ్చిందని అన్నారు. మానసిక, శారీరక దివ్యాంగుల కొరకు సమయాన్ని, శక్తిమేర కృషిని ప్రతిఒక్కరు అందించాలని పిలుపునిచ్చారు. వయస్సుతో పాటు శరీరంలో మార్పులు సంభవిస్తాయని, వాటికి అనుగుణంగా పిల్లలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్య ప్రాముఖ్యం, పాఠశాల వద్ద లేదా ఇంటి వద్ద ఎవరివల్లనైన ఇబ్బందులు ఎదురైతే వాటిని గురించి ధైర్యంగా తల్లిదండ్రులకు గాని టీచర్లకు గాని చెప్పేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. గతంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీలలో చెస్ పోటీలలో పాల్గొన్న అంధులను చూడగానే ఎంతో ఆద్భుతంగా అనిపించిందని, ఇలాంటి సంఘటనలు అనుకున్న విజయాలను సొంతం చేసుకోవడంలో ఎదురయ్యే ఎన్నో ప్రశ్నలకు సమాదానాలుగా నిలుస్తాయని అభివర్ణించారు. జిల్లాలోని బధిరుల పాఠశాలలో లైబ్రరి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యం బారిన పడకుండా ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, పరిశుభ్రతను పాటించడం, ఉతికిన బట్టలు వేసుకోవడం వంటి వాటిని పాటించాలని, మనం ఎంత పరిశుభ్రంగా ఉంటామో అంత అందంగా కనిపిస్తామని తెలిపారు. విద్యలోనే కాదు అవకాశం లభిస్తే ఏ రంగంలోనైన విజయాన్ని సాధించగలమనడానికి నిదర్శనంగా నేటి బధిరుల పాఠశాల విద్యార్థులు నిలిచి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అంతకుముందు బధిరుల విద్యార్థులు కాగితాలతో చేసిన పూల బోకేలను, పేపర్పై గీసిన కలెక్టర్ చిత్రాన్ని కలెక్టర్కు అందించారు. అనంతరం నృత్యప్రదర్శన చేసి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఇతరుల వల్ల కలిగే ఇబ్బందులపై ఎలా స్పందించాలని అనే వాటిని ప్రదర్శించారు. అనంతరం ఫిబ్రవరి 4, 5, 6వ తేదీలలో ముంబాయిల్ జరిగిన సైరో ఒలంపిక్లో పాల్గొని 16 ఇవెంట్లలో 17 బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, సిడబ్ల్యూసి ధనలక్ష్మి, డాక్టర్ నజియా ఫాతిమా, షీ టీం సీఐ శ్రీలత, స్వప్న, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో నిరంతర దర్శనాలు నిలిపివేయాలి

**- సుప్రభాత, పవళింపు సేవలకు ఆటంకం**
**- దేవాదాయ శాఖ కమిషనర్కు ఫిర్యాదు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**

**వేములవాడ, ప్రభాతవార్త:** ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో 24గంటలు ఆలయాన్ని తెరిచి ఉంచి, దర్శనాలకు అనుమతించడాన్ని రద్దు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్కు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఫిర్యాదు చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో ఆదివారం రాత్రి నిరంతరం దర్శనాలు భక్తులకు అందుబాటులో ఉంచారు. దీంతో స్వామివారి సుప్రబాత, పవళింపు సేవలకు ఆటంకం కలగుతుందని రామకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన తిరుమల యాదాద్రి, బాసర, భద్రాచలం, కొండగట్టు, ధర్మపురి ఆలయాల్లో పవళింపు సేవ కాగానే, ఆలయాలను మూసివేస్తున్నారని తెలిపారు. ఎందుకు విరుద్ధంగా వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం నుంచి సోమవారం రాత్రి వరకు దాదాపు 36గంటల పాటు ఆలయాన్ని తెరిచి ఉంచడంతో స్వామివారికి విశ్రాంతి లేకుండా ఉంటుందని అన్నారు. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిలల్లకుండా ఆలయ వేళలను మార్చేటప్పుడు శృంగేరి పీఠాధిపతి కంచి కామకోటి పీఠాధిపతుల అనుమతులు తీసుకొని మార్పులను చేయాలని కోరారు. ఫిర్యాదు ప్రతులను దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, పీఠాధిపతులు, వేములవాడ ఎమ్మెల్యేకు పంపారు.